**మహారాష్ట్ర తరహాలో**

**బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ రిగ్గింగ్**

**న్యూఢిల్లీ :** గత ఏడాది నవంబర్‌లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగినట్లు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అదే తరహాలో ఈ ఏడాది బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ రిగ్గింగ్ జరగనున్నట్లు ఆయన పేర్కొన్నారు. తన ఎక్స్ అకౌంట్‌లో రాహుల్ ఇవాళ ఓ పోస్టు పెట్టారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల రిగ్గింగ్‌పై రాహుల్ రాసిన కథనాన్ని ఓ పత్రికలో పోస్టు చేశారు. ఆ పత్రిక రిపోర్టును ఆయన తన ఎక్స్‌లో పోస్టు చేశారు. రిగ్గింగ్ ప్రజాస్వామ్యానికి 2024 మహారాష్ట్ర ఎన్నికలు బ్లూప్రింట్ అని, ఆ రిగ్గింగ్ ఎలా జరిగిందో ఈ ఆర్టికల్‌లో తెలుస్తుందని రాహుల్ వెల్లడించారు.అయిదు దశల్లో రిగ్గింగ్ జరుగుతుందని తన కథనంలో రాహుల్ తెలిపారు.


ప్రభాత
# సూర్య
www.suryaa.news
తెలుగు జాతీయ దిన పత్రిక
వేల రూ.5/ - పేజీలు : 8 ఆదివారం 8 జూన్ 2025 సంపుటి: 01, సంచిక : 34



విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD





## చాట్ జీపీటీ వాడకంలో..
# భారత్ నంబర్ 1

- రెండో స్థానంలో అమెరికా
- 13.5% యూజర్లతో ప్రపంచంలో టాప్
- 10.8 కోట్లకు చేరిన వినియోగదారులు
- డీప్‌సీక్ వినియోగంలోనూ టాప్%-%3లో
- భారతీయుల జీవితంలో ఏఐ మమేకం

# రోజంతా ఉత్కంఠ

**మూడు లేదా నాలుగు బెర్తులను భర్తీ చేసేందుకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్**

**నేడు రాష్ట్ర కేబినెట్ విస్తరణ.. మధ్యాహ్నం 12:15 గంటలకు ముహూర్తం**

- వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్‌కు మంత్రి పదవులు ఖరారు
- అడ్లూరి లక్ష్మణ్, కవ్వంపల్లిలో ఒకరికి అవకాశం.. అడ్లూరివైపే అధిష్ఠానం మొగ్గు
- రెడ్లకు చాన్స్ ఇస్తే సుదర్శన్‌రెడ్డికే పదవి.. విస్తరణపై శనివారమంతా ఉత్కంఠ
- ముఖ్యమంత్రిని కలిసిన మాదిగ సామాజికవర్గ ఎమ్మెల్యేలు.. అందుబాటులో ఉండాలని సూచించిన రేవంత్‌రెడ్డి



హైదరాబాద్

ఎట్టకేలకు రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. కేబినెట్‌లో ఖాళీగా ఉన్న ఆరు బెర్తులకు గాను మూడు లేదా నాలుగు బెర్తులను భర్తీ చేసేందుకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కొత్త మంత్రులు ఆదివారం మధ్యాహ్నం 12:15 గంటలకు రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేస్తారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. కొత్త మంత్రులుగా వాకిటి శ్రీహరి ముదిరాజ్ (మక్తల్), గడ్డం వివేక్ (చెన్నూరు) పేర్లు ఖరారయ్యాయి. మాదిగ సామాజికవర్గం నుంచి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లేదా కవ్వంపల్లి సత్యనారాయణకు అవ కాశం లభించవచ్చని సమాచారం. అడ్లూరివైపే పార్టీ పెద్దలు మొగ్గుచూపుతున్నట్లు తెలిసింది. రెడ్డి సామా జికవర్గానికి ఈసారి విస్తరణలో లేదనే చర్చ - మిగతా2లో



## రాహుల్.. ఏం మాట్లాడుతున్నారో మీకైనా తెలుస్తోందా?

- ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ విమర్శలు
- "రాహుల్ గాంధీ రాష్ట్ర ఓటర్లను అవమానించారు.
- తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడం ఆయన అలవాటుగా మార్చుకున్నారు
- వారి తీరు ఇలాగే కొనసాగితే ఎప్పటికీ గెలవలేరు



## ఖరీఫ్‌కు యూరియా
# కొరత

- ఈ సారి 9.8లక్షల టన్నుల అవసరం
- అందుబాటులో 3.78 లక్షల టన్నులే
- మిగతా ఎరువుల సరఫరా.. అంతంతే
- సరిపడా ఇవ్వాలని కేంద్రానికి తుమ్మల లేఖలు




## తెలంగాణ కల్పతరువు
# కాళేశ్వరం

- ఇంజినీరింగ్ అద్భుతమని సీడబ్ల్యూసీనే చెప్పింది
- తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టుకు మహారాష్ట్ర ప్రభుత్వం ససేమిరా
- అందుకే ప్రత్యామ్నాయం.. కేంద్ర సంస్థ వాప్కోస్ ఎంపిక చేసిందే మేడిగడ్డ
- మేడిగడ్డలోని 85 పియర్లలో కుంగినవి రెండే
- దీనికే కాళేశ్వరం కుప్పకూలిందంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం
- కమిషన్ ముందుకు తప్పకుండా వెళ్తాం
- కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు చేస్తాం: హరీశ్‌రావు

వివరాలు 2లో..

## కొవిడ్‌పై సర్కారు సన్నద్ధత

- 10 లక్షల టెస్టింగ్ కిట్ల కొనుగోలుకు టెండర్లు
- మాస్కులు, శానిటైజర్ల కోసం కూడా
- ఇప్పటికే 5 వేల ఆర్టీపీసీఆర్ కిట్లకు పీవోలు
- 7.5 కోట్ల పారాసిటమాల్ మాత్రలు సిద్ధం
- రాష్ట్రంలో పెరుగుతున్న కొవిడ్ కేసులు
- దేశవ్యాప్తంగా 5,755 కేసుల నమోదు





## ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

- ఐదుగురు మావోలు మృతి.. తెలుగు నేతలే టార్గెట్‌గా ఆపరేషన్
- ఘటన స్థలంలో రెండు ఏకే 47 రైఫిళ్లు, పేలుడు పదార్థాలు స్వాధీనం
- ఈ నెల 5 నుంచి జరుగుతున్న ఎదురు కాల్పుల్లో మొత్తం ఏడుగురు మావోయిస్టులు మృతి

3లో




## సబ్‌కమిటీ కంటే ముందే
# మేడిగడ్డకు అనుమతి

- ఆ కమిటీ కాళేశ్వరం కోసం వేసింది కాదు..
- అసలు ప్రాజెక్టే మంత్రివర్గం ఆమోదం పొందలేదు..
- జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు ఈటల చెప్పినవి అబద్ధాలు
- మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు జీవో ప్రతితో తుమ్మల

## మేడిగడ్డ నుంచి ఐదేళ్లలో ఎత్తిపోసింది
# 162 టీఎంసీలే

- 22 లక్షల ఎకరాలకు నీరు ఎట్లా ఇచ్చారో చెప్పాలి
- మీ నిర్ణయాలతో రాష్ట్రంపై శాశ్వతంగా ఆర్థికభారం
- కేసీఆర్, హరీశ్‌రావులపై ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధ్వజం
- "కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ గుండెకాయ అని చెప్పింది మీరే
- ఆ బ్యారేజీ నుంచి ఎత్తిపోసిన నీటినే కాళేశ్వరం నీటిగా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది.



హైదరాబాద్

'కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ బ్యారేజీ నుంచి ఐదేళ్లలో ఎత్తిపోసిన నీళ్లు 162 టీఎంసీలు. వరదలు వచ్చిన సమయంలో వీటిలో సముద్రంలోకి వదిలింది 63 టీఎంసీలు. మిగిలిన 99 టీఎంసీలతో 22 లక్షల ఎకరాలకు నీళ్లు ఎట్లా ఇచ్చారో చెప్పాలి' అని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి భారాస నేత హరీశ్‌రావును ప్రశ్నించారు. కాళేశ్వరంపై హరీశ్ అవాస్తవ ప్రచారం చేశారంటూ మండిపడ్డారు. భారాస చేసిన ప్రచారానికి అంశాల వారీగా సమాధానం ఇస్తూ శనివారం ప్రకటన విడుదల చేశారు. "కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ గుండెకాయ అని చెప్పింది మీరే. ఆ బ్యారేజీ నుంచి ఎత్తిపోసిన నీటినే కాళేశ్వరం నీటిగా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. 2019లో ఆ బ్యారేజీ - మిగతా2లో

## స్వగృహ ఫ్లాట్లు.. హౌసింగ్ ప్లాట్ల వేలానికి సర్కారు పచ్చజెండా

- దశలవారీగా విక్రయానికి మంత్రివర్గ ఉప సంఘం ఆమోదం
- ఈ నెల 20నాటికి నోటిఫికేషన్లు
- 4 వేల కోట్లకుపైగా ఆదాయం వచ్చే చాన్స్

2



# స్వగృహ ఫ్లాట్లు.. హౌసింగ్ ప్లాట్ల వేలానికి సర్కారు పచ్చజెండా

హైదరాబాద్

రాష్ట్ర గృహనిర్మాణ శాఖకు అనుబంధంగా ఉన్న రాజీవ్ స్వగృహ కార్పొరేషన్, హౌసింగ్ బోర్డుల పరిధిలోని ఆస్తుల వేలానికి సర్కారు పచ్చజెండా ఊపింది. రాజీవ్ స్వగృహ టవర్లలోని ఫ్లాట్లు, ఓపెన్ ప్లాట్లతోపాటు హౌసింగ్‌బోర్డు పరిధిలోని ఓపెన్ ప్లాట్లను, ఖాళీ స్థలాలను విక్రయించనుంది. దీనిపై గృహనిర్మాణ శాఖ చేసిన ప్రతిపాదనలకు వనరుల సమీకరణ కోసం ఏర్పాటైన క్యాబినెట్ సబ్‌కమిటీ ఆమోదం తెలిపింది. ఈ ఆస్తుల వేలానికి సంబంధించి ఈ నెల (జూన్) 20 నాటికి నోటిఫికేషన్లు విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. రాజీవ్ స్వగృహ పరిధిలోని ఆస్తుల వేలంతో సుమారు రూ.3,538 కోట్లు, హౌసింగ్ బోర్డు పరిధిలోని ఆస్తుల వేలంతో సుమారు రూ.600కోట్లు కలిపి.. రూ.4 వేల కోట్లకుపైగా ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ ఆదాయంతో.. ఔటర్‌రింగ్ రోడ్డు పరిసరాలు, ఇతర జిల్లాల్లో సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండే హౌజింగ్ పథకాలను చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది.



**ప్రాంతాన్ని బట్టి కనీస ధర నిర్ణయం**

రాజీవ్ స్వగృహ పరిధిలో పోచారం, బండ్లగూడ, గాజులరామారం ప్రాంతాల్లో పూర్తయిన, అసంపూర్తిగా ఉన్న టవర్లు, వాటిల్లోని ఫ్లాట్లకు ప్రాంతాన్ని బట్టి అధికారులు కనీస ధరలను ఖరారు చేశారు. బండ్లగూడలో పూర్తయినఅపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్లకు చదరపు అడుగు రూ.3వేలు, అసంపూర్తిగా ఉన్న వాటికి రూ.2,750చొప్పున ధర నిర్ణయించారు. పోచారంలో పూర్తయిన ఫ్లాట్లకు రూ.2,750, అసంపూర్తి వాటికి రూ.2,250 చొప్పున ధర ఖరారు చేశారు.

**వేలం వేయనున్న ఆస్తులు ఇవే..**

రాజీవ్ స్వగృహ, హౌసింగ్ బోర్డు ఆస్తులను ఒకేసారి కాకుండా దశలవారీగా వేలం వేయాలని నిర్ణయించారు. మొదటి విడతలో మేడ్చల్-మల్కాజ్‌గిరి, ఖమ్మం జిల్లాలతోపాటు మరో 9 ప్రాంతాల్లో కలిపి 11 చోట్ల ఉన్న ఆస్తులను వేలం వేయనున్నారు. ఈ ఆస్తుల వేలంతో సుమారు రూ.900 కోట్ల వరకు ఆదాయం రావొచ్చని అంచనా. మేడ్చల్ జిల్లా పరిధిలోని పోచారం (సద్భావన టౌన్‌షిప)లో 601 ఫ్లాట్లున్నాయి. ఇదే జిల్లా పరిధిలోని గాజులరామారంలో 5 టవర్లు, పోచారంలో 6, ఖమ్మంలో పోలేపల్లి దగ్గర అసంపూర్తిగా ఉన్న 8 టవర్లతోపాటు 3.38 ఎకరాల ఖాళీ స్థలాన్ని వేలం వేయనున్నారు. మేడ్చల్ పరిధిలోని బండ్లగూడ (సహభావన టౌన్‌షిప)లో 159 ఫ్లాట్లు ఉన్నాయి. వీటిలో 3బీహెచ్‌కే డీలక్స్ ఫ్లాట్లు 3, 3బీహెచ్‌కే 8, 2బీహెచ్‌కే19, 1బీహెచ్‌కే ఫ్లాట్లు 129 ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాలోని కుర్మలగూడలో 20, చందానగర్‌లో 3, తొర్రూరులో 514, మహబూబ్‌నగర్ జిల్లాలోని పోతులమడుగులో 111, అమిస్తాపూర్‌లో 45, బహదూర్‌పల్లిలో 69ప్లాట్లు ఉన్నాయి. హౌసింగ్ బోర్డు పరిధిలో కేపీహెచ్‌బీ-4వ ఫేజ్‌లో 7.33 ఎకరాల్లో ఉన్న ఖాళీ భూములు, అదే కాలనీలో ఉన్న రెండు ఓపెన్ ప్లాట్లు (ఒకటి 4,598 చ.గ, రెండోది 2,420 చ.గ).. నాంపల్లిలో ఉన్న 1,148 చదరపు అడుగుల ఖాళీ స్థలం వేలం వేయనున్నారు.

**ఆస్తుల కొనుగోలుకు మంచి అవకాశం**

రాజీవ్ స్వగృహ కార్పొరేషన్, హౌసింగ్ బోర్డు పరిధిలోని ఆస్తుల వేలానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని హౌసింగ్ బోర్డు కమిషనర్ వీపీ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. వివాదాలు లేని భూములు, అందుబాటులో ఉండే ధరలతో నిర్మించిన అపార్ట్‌మెంట్లు, ఫ్లాట్లను కొనుగోలు చేసుకునేందుకు ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు.

**కేపీహెచ్‌బీ-7లో 11న ప్లాట్ల వేలం**

కూకట్‌పల్లి హౌజింగ్ బోర్డు (కేపీహెచ్‌బీ) ఏడో ఫేజ్‌లోని 17 ప్లాట్లను ఈ నెల 11న బహిరంగ వేలం వేయనున్నారు. ఇందులో 13 వాణిజ్య, నాలుగు నివాస కేటగిరీ ప్లాట్లు ఉన్నాయి. నివాస కేటగిరీకి చదరపు గజానికి రూ.1.25 లక్షలు, వాణిజ్య కేటగిరీకి చదరపు గజం రూ.1.50 లక్షలు కనీస ధరగా నిర్ణయించారు. నివాస కేటగిరీ ప్లాట్ విస్తీర్ణం 194.44 చదరపు గజాలుకాగా.. వాణిజ్య ప్లాట్ల విస్తీర్ణం 151.92 చదరపు గజాల నుంచి 978.92 చ.గజాల వరకు ఉన్నాయి.

# తెలంగాణ కల్పతరువు కాళేశ్వరం

హైదరాబాద్

భవిష్యత్‌లో ప్రతికూల పరిస్థితుల్లోనూ తెలంగాణ రాష్ట్రానికి కల్పతరువు కాళేశ్వరం ప్రాజెక్టు అని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు స్పష్టం చేశారు. "హైదరాబాద్‌కు 30 టీఎంసీలు, జనగామ, కరీంనగర్, మేడ్చల్ తదితర జిల్లాలకు 10 టీఎంసీలు, పరిశ్రమలకు 16 టీఎంసీలు అవసరమవుతాయి. వీటికి కాళేశ్వరం జలాలు వినియోగించుకోవచ్చు. గత ఏడాది వర్షాలు బాగా పడ్డాయి కాబట్టి మనకు ఇబ్బందులు రాలేదు. మిడ్‌మానేరు నుంచి నీళ్లు తెచ్చుకున్నాం. ఒకవేళ కరవు వస్తే.. ఈ అవసరాలకు నీటి కొరత ఏర్పడుతుంది. ప్రభుత్వం భేషజాలకు పోకుండా.. వెంటనే మేడిగడ్డను పునరుద్ధరించాలి" అని ఆయన డిమాండ్ చేశారు. 'కాళేశ్వరంపై దుష్ప్రచారం.. వాస్తవాలు' పేరిట తెలంగాణ భవన్‌లో శనివారం హరీశ్‌రావు సుమారు గంటన్నర సేపు అంశాల వారీగా ఆధారాలు, డాక్యుమెంట్లు చూపుతూ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కాళేశ్వరం అనేది ఇంజినీరింగ్ అద్భుతమని కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) ఛైర్మనే చెప్పారు. భారాసకు మంచి పేరొస్తుందని కాంగ్రెస్ నాయకులు ఇన్నాళ్లు బురద చల్లారు. తాము చేసిన ఆరోపణలను నిజం అని చెప్పించుకోవడానికి విచారణల పేరిట తంటాలుపడుతున్నారు" అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. "కాళేశ్వరం అంటే ఒక బ్యారేజీ కాదు.. అనేక బ్యారేజీలు, రిజర్వాయర్లు, సబ్‌స్టేషన్ల సమాహారం. ఇందులో మేడిగడ్డ బ్యారేజీని 7 బ్లాకులుగా 85 పియర్లతో నిర్మించారు. వీటిలో కేవలం రెండు పియర్లు కుంగితే.. మొత్తం కాళేశ్వరం కుప్పకూలిందంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోంది. కమిషన్ ముందుకు వెళ్లడానికి మేం భయపడటం లేదు. తప్పకుండా వెళ్తాం. ప్రాణత్యాగానికే సిద్ధపడిన నాయకుడు.. మీ తాటాకు చప్పుళ్లకు భయపడతారా? కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాలను కమిషన్ ముందు పటాపంచలు చేస్తాం.

**ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ నిర్లక్ష్యం**

2007 నుంచి 2014 వరకు కేంద్రంలో, మహారాష్ట్రలో, అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ కాంగ్రెస్ ప్రభుత్వాలే అధికారంలో ఉన్నప్పటికీ.. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్రం నుంచి ఎలాంటి అనుమతి సాధించలేదు. మహారాష్ట్రతో ఎలాంటి ఒప్పందం చేసుకోలేదు. తట్టెడు మట్టి కూడా తవ్వకుండానే.. మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరిట రూ.1,052 కోట్లు ఖర్చు చేసినట్లు కాగ్ అప్పట్లో నివేదిక ఇచ్చింది. 2007లో రూ.17,875 కోట్లకు జీవో ఇచ్చి.. 19 నెలల్లో ఏ పనీ చేయకుండానే ప్రాజెక్టు విలువను రూ.40,300 కోట్లకు పెంచారు. ఈ ప్రాజెక్టు కోసం రూ.10 వేల కోట్లు ఖర్చు చేశామని కాంగ్రెస్ చెబుతున్నది అబద్ధం. వాళ్లు చేసిన ఖర్చు కేవలం రూ.3,780 కోట్లు మాత్రమే. అయితే ఆ ప్రాజెక్టును 152 మీటర్ల ఎత్తులో అంగీకరించేది లేదని.. 148 మీటర్ల ఎత్తులో నిర్మిస్తేనే సమ్మతిస్తామని అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డికి మహారాష్ట్ర ప్రభుత్వం తేల్చిచెప్పిందనే విషయం తెలంగాణ ఏర్పాటైన తర్వాత తెలిసింది.

**కాళేశ్వరం ప్రాజెక్టు గురించి వివరిస్తున్న హరీశ్‌రావు**

మేడిగడ్డకు ఎందుకు మార్చాల్సి వచ్చిందంటే తెలంగాణ ఏర్పడ్డాక.. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవ తీసుకొని మహారాష్ట్ర ప్రభుత్వంతో పలు పర్యాయాలు చర్చలు జరిపారు. తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తులో నిర్మాణానికి భారాస ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసింది. కానీ అప్పటి మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడణవీస్ ఒప్పుకోలేదు. పైగా తుమ్మిడిహెట్టి వద్ద చాప్రాల్ వైల్డ్‌లైఫ్ ప్రాంతం కూడా ఉండడంతో కేంద్ర అటవీ, పర్యావరణ అనుమతులు సాధించడం కష్టమని, తీవ్ర కాలయాపన జరుగుతుందని తేలింది. ఇదే సమయంలో అవసరమైన నికర జలాలు లేనందున ప్రాజెక్టుపై పునరాలోచించుకోవాలని సీడబ్ల్యూసీ సూచించింది. దీంతో కేంద్ర ప్రభుత్వ సంస్థ వాప్కోస్‌ను తెలంగాణ ప్రభుత్వం సంప్రదించి, నీటి లభ్యత ప్రాంతాన్ని సూచించాల్సిందిగా కోరింది. వాప్కోస్ సమగ్రంగా పరిశీలించి ఎంపిక చేసిన స్థలమే మేడిగడ్డ. దీనిపై మంత్రులుగా నేను, ఈటల రాజేందర్, తుమ్మల నాగేశ్వరరావులతో కూడిన మంత్రివర్గ ఉపసంఘాన్ని ప్రభుత్వం నియమించగా.. మా కమిటీ కూడా ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు మార్చాలని నివేదిక ఇచ్చింది. విశ్రాంత ఇంజినీర్ల కమిటీ కూడా మేడిగడ్డ అనువైన ప్రదేశమని నివేదికలో స్పష్టం చేసింది. అయితే తాడిచర్ల బొగ్గుగనులు, సింగరేణి ఓపెన్‌కాస్ట్ గనులు ఉన్నందున మేడిగడ్డ నుంచి మిడ్‌మానేరుకు నీటి తరలింపులో అవరోధాలు ఎదురవుతాయని సూచించడంతో.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించి ఎల్లంపల్లికి, అక్కడి నుంచి మిడ్‌మానేరుకు నీటిని తరలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్, జూరాల, పులిచింతల, సింగూర్, ఎల్లంపల్లి, దేవాదుల ప్రాజెక్టుల అంచనాలు రెట్టింపు నుంచి 107 రెట్ల వరకు కూడా పెరిగాయి. కానీ అతి తక్కువ అంచనా పెంపుతో పూర్తిచేసిన ప్రాజెక్టు దేశంలో కాళేశ్వరం ఒక్కటే. అది కూడా 0.5 రెట్లు మాత్రమే. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా కేవలం 11 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ చేసే అవకాశం ఉండేది. కానీ కేసీఆర్ ముందుచూపుతో కాళేశ్వరం ద్వారా 141 టీఎంసీల నీరు నిల్వ ఉండేలా 16 రిజర్వాయర్ల నిర్మాణం జరిగింది.

**రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందా?**

ఈ ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరాకు కూడా నీళ్లు రాలేదని కాంగ్రెస్ విమర్శిస్తోంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంజినీర్లు ఇచ్చిన నివేదిక ప్రకారం.. ఈ ప్రాజెక్టు 20 లక్షల ఎకరాలకు నీళ్లు అందించింది. రూ.లక్ష కోట్లు కొట్టుకుపోయాయని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ఆరోపణల్లోనూ నిజం లేదు. ఎన్‌డీఎస్ఏ నివేదికలోనే మేడిగడ్డ బ్యారేజీకి మరమ్మతులు చేయొచ్చని స్పష్టంగా పేర్కొంది. ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యత, డిజైన్ల మీద చేస్తున్న విమర్శలు సత్యదూరమే. నాలుగు దశాబ్దాల్లో ఎన్నడూ రానంతగా 2022లో 29 లక్షల క్యూసెక్కుల వరద, 2023లో 15 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా.. ప్రాజెక్టు చెక్కు చెదరలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు డీపీఆర్‌లో అంచనా వ్యయం రూ.80,190 కోట్లు. భారాస ప్రభుత్వం ఖర్చు చేసింది రూ.94 వేల కోట్లు. మరి రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందనేది గోబెల్స్ ప్రచారమే" అని హరీశ్‌రావు వివరించారు.

# కొవిడ్‌పై సర్కారు సన్నద్ధత

హైదరాబాద్

దేశంలో కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కరోనా వ్యాప్తిని ఎదుర్కొనేందుకు సన్నద్ధమైంది. ఈ క్రమంలో టెస్టింగ్ కిట్లు, మాస్కులు, శానిటైజర్లు, ఔషధాలను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇటీవల జరిగిన ఓ సమీక్షలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. ఆ మేరకు రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకుడి విభాగం తాజాగా తెలంగాణ రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక సదుపాయాలభివృద్ధి సంస్థ(టీజీఎంఎస్ఐడీసీ)కి ఇండెంట్ పెట్టింది. దీంతో.. టీజీఎంఎస్ఐడీసీ రంగంలోకి దిగింది. బోధనాస్పత్రుల్లో కొవిడ్ చికిత్సకు అవసరమైన ఔషధాల అవసరం ఏ మేర ఉందనే అంశంపైనా దృష్టిసారించింది.

**10 లక్షల ర్యాపిడ్ కిట్లు**

కొవిడ్ నిర్ధారణకు ఆర్టీపీసీఆర్, ర్యాపిడ్ యాంటీ-జెన్ కిట్లను వినియోగిస్తారు. ఐదు వేల ఆర్టీపీసీఆర్, 10 లక్షల ర్యాపిడ్ కిట్ల కోసం టెండర్లకు టీజీఎంఎస్ఐడీసీ ఆహ్వానించింది. ఈ నెల 9తో టెండర్ల ప్రక్రియ ముగుస్తుందని అధికారులు తెలిపారు. దీంతోపాటు.. ఎన్-95 మాస్కులు 7.35 లక్షల మేర అందుబాటులో ఉండగా.. 10.32 లక్షల సాధారణ(సర్జికల్) మాస్కులు, శానిటైజర్ల కోసం టెండర్లను ఆహ్వానించారు. 7.5 కోట్ల పారాసిటమాల్ మాత్రలు, 35.6 లక్షల అజిత్రోమైసిన్, 1.43 కోట్ల అమోక్సిలిన్(యాంటీబయాటిక్స్), 6.5 కోట్ల విటమిన్ బీ/జింక్, 1.06 కోట్ల విటమిన్ సీ, 37.3 లక్షల లివోసిట్రాజిన్ ట్యాబ్లెట్లు, 16.27 లక్షల యాంబ్రోక్సెల్ సిరప్ సీసాలు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.

**అందుబాటులో ఔషధాలు**

కొవిడ్ చికిత్సకు అవసరమయ్యే అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉన్నాయి. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉన్నాం. టెండర్లు ఆహ్వానించిన ర్యాపిడ్ టెస్టింగ్ కిట్లు, శానిటైజర్లు, సర్జికల్ మాస్కులు త్వరలో అందుబాటులోకి వస్తాయి.

## రోజంతా ఉత్కంఠ

-మొదటిపేజీ తరువాయి

జరుగుతోంది. ఒకవేళ లభిస్తే మాత్రం నిజామాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ నేత పి.సుదర్శన్ రెడ్డికే ఎక్కువ అవకాశాలున్నాయి. కొత్త మంత్రులతో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించనున్నారు.

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ అంశం శనివారం రోజంతా చర్చనీయాంశమైంది. ఆదివారం ఉదయమే విస్తరణ ఉంటుందని, కాదుకాదు మధ్యాహ్నం అంటూ విస్తృతంగా ఊహాగానాలు వెలువడ్డాయి. అయితే, విస్తరణపై ఏఐసీసీ కానీ, టీపీసీసీ కానీ శనివారం అర్ధరాత్రి వరకు ఎలాంటి సంకేతాలు ఇవ్వలేదు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ శనివారం ఢిల్లీలోనే ఉన్నారు. అర్ధరాత్రి తర్వాత హైదరాబాద్‌కు చేరుకుంటారని రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. ఆదివారం ఉదయం శిల్పకళావేదికలో జరిగే హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ఆ కార్యక్రమం మినహా మరో కార్యక్రమం గవర్నర్ షెడ్యూల్‌లో లేదని రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి కూడా హాజరు కానున్నారు. దీంతో ఈ కార్యక్రమం అనంతరం రాజ్‌భవన్‌లో మధ్యాహ్నం తర్వాత కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం ఉంటుందనే ప్రచారం జరిగింది.

కానీ, సాధారణ పరిపాలన విభాగం (జీఏడీ)కి కానీ, రాజ్‌భవన్‌కు కానీ ప్రమాణ స్వీకార కార్యక్రమ ఏర్పాట్ల కోసం ఎలాంటి సమాచారం అందలేదు. దీంతో అసలు విస్తరణ ఉంటుందా? ఉండదా? ఉంటే ఎన్ని బెర్తులు భర్తీ చేస్తారన్న దానిపై ఉత్కంఠ వీడలేదు. శనివారం అర్ధరాత్రి ఈ అంశంపై స్పష్టత వచ్చింది. మంత్రివర్గ విస్తరణకు ఏర్పాట్లు చేయాలని జీఏడీ నుంచి గవర్నర్ కార్యాలయానికి సమాచారం అందించారు. దీంతో నేటి మంత్రివర్గ విస్తరణ కార్యక్రమానికి ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి.

**అందుబాటులో ఉండండి**

కేబినెట్ విస్తరణపై ఊహాగానాలు రేగిన నేపథ్యంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు శనివారం సాయంత్రం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మందుల సామేలు, కాలె యాదయ్య, వేముల వీరేశంలు సీఎం రేవంత్‌ను కలిసి తమ సామాజిక వర్గానికి కేబినెట్‌లో స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన రేవంత్.. కేబినెట్ విస్తరణ ఎప్పుడైనా జరగొచ్చని, ఆదివారం ఐదుగురు హైదరాబాద్‌లోనే అందుబాటులో ఉండాలని సూచించారు. మరోవైపు అధిష్ఠానానికి తాను ప్రతిపాదనలు మాత్రమే పంపగలనని, తుది నిర్ణయం ఢిల్లీ పెద్దలదేనని ఆ ఎమ్మెల్యేలతో సీఎం చెప్పినట్టు సమాచారం.

**విస్తృత చర్చల అనంతరం..**

గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌లతో కాంగ్రెస్ అధిష్ఠానం చర్చించింది. అందరి అభిప్రాయాలు విన్న తర్వాత ఎవరెవరికి చోటు కల్పించాలో నిర్ణయం చెబుతామన్న అధిష్ఠానం శనివారం తన అభిప్రాయాన్ని తెలిపినట్లు సమాచారం. అనంతరం పార్టీకి సంబంధించిన పలువురు నాయకులతో ముఖ్యమంత్రి చర్చించినట్లు తెలిసింది. నాలుగో పేరును ప్రస్తుతానికి పక్కనపెట్టి రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ముగ్గురికి అవకాశం కల్పిస్తే మరో మూడు స్థానాలు ఖాళీగా ఉంటాయి. వీటితోపాటు చీఫ్ విప్ పదవి భర్తీకి కూడా కసరత్తు సాగుతోంది. బీసీల నుంచి ఆది శ్రీనివాస్ ప్రస్తుతం శాసనసభలో విప్‌గా ఉన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి మంత్రివర్గంలో ఎవరూ లేనందున వికారాబాద్ ఎమ్మెల్యే, సభాపతి ప్రసాద్‌కుమార్‌ను మంత్రివర్గంలోకి తీసుకుని అదే సామాజికవర్గానికి చెందిన మరొకరికి సభాపతి పదవి ఇస్తే ఎలా ఉంటుందనే అంశం కూడా పార్టీ పరిశీలనలో ఉన్నట్లు నేతలు చెబుతున్నారు. మంత్రి పదవుల కోసం గట్టిగా పోటీపడుతున్నవారిలో ఒకరికి చీఫ్ విప్ పదవి ఇచ్చి సర్దుబాటు చేసే అవకాశాలున్నాయి. గత 4 రోజులుగా హైదరాబాద్‌లోనే ఉన్న మీనాక్షి నటరాజన్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో విస్తృతంగా చర్చించిన నేపథ్యంలో సామాజిక న్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని విస్తరణ ఉండాలని అధిష్ఠానానికి సూచించినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. పార్టీ లైనుకు భిన్నంగా ఎవరు మాట్లాడినా తదుపరి పదవుల్లో వారికి ప్రాధాన్యం ఉండదని స్పష్టం చేస్తున్నట్లు సమాచారం.

**సీఎంకు వినతిపత్రం..**

ఎస్సీ వర్గీకరణ అమలుకు దేశంలోనే తొలిసారి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టినందున దానిప్రకారం మంత్రివర్గంలో తమ వర్గానికి తగు ప్రాతినిధ్యం కల్పించాలని మాదిగ సామాజికవర్గ ఎమ్మెల్యేలు శనివారం సీఎం రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి వినతిపత్రం అందజేశారు. అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వేముల వీరేశం, సామేల్, కవ్వంపల్లి సత్యనారాయణ, కాలె యాదయ్య సీఎంను కలిసినవారిలో ఉన్నారు. గత ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కూడా తమ వర్గానికి తగినన్ని టికెట్లు ఇవ్వలేదని, అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా అవకాశం రాలేదని, మంత్రివర్గంలో తప్పనిసరిగా ఒకరికి చోటు కల్పించాలని వారు సీఎంను కోరినట్లు తెలుస్తోంది.

## మేడిగడ్డ నుంచి ఐదేళ్లలో ఎత్తిపోసింది 162 టీఎంసీలే

-మొదటిపేజీ తరువాయి



నిర్మాణం పూర్తయితే.. అక్కడి నుంచి 2019-20లో 61 టీఎంసీలు, 2020-21లో 31.82, 2021-22లో 33, 2022-23లో 25.97, 2023-24లో 8.93 టీఎంసీలు కలిపి 162 టీఎంసీలు ఎత్తిపోశారు. వరదలతో దిగువకు వదిలిన 63 టీఎంసీలు పోనూ మిగులు నీటితో 22 లక్షల ఎకరాలకు ఎట్లా నీరిచ్చినట్లు? మరోవైపు 2022లో సిరిపురం (అన్నారం) పంప్‌హౌస్, కన్నెపల్లి (మేడిగడ్డ) పంప్‌హౌస్ గోడ కూలి.. మోటార్లన్నీ దెబ్బతిన్నాయి. 2023 అక్టోబరు 21న మేడిగడ్డ బ్యారేజీ కుంగింది. మూడు బ్యారేజీలను నీళ్ల మళ్లింపునకు కాకుండా నిధుల మళ్లింపునకు నిర్మించారు. 1975లో రాతితో నిర్మించిన ఫరక్కా బ్యారేజీ ఇప్పటికీ చెక్కు చెదరలేదు.

**కాంగ్రెస్‌కు పేరు వస్తుందని..**

తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీని కడతామని మహారాష్ట్రతో ఒప్పందం చేసుకొని ఏనుగులతో ర్యాలీలు తీయలేదా? కాంగ్రెస్‌కు పేరు వస్తుందని, భారాసకు పైసలు రావనే దానిని నిర్మించలేదు. ఆ బ్యారేజీ నిర్మించి ఉంటే 100 కి.మీ. వరకు గ్రావిటీ ద్వారా నీళ్లు వచ్చేవి. అలాకాకుండా 100 కి.మీ. దిగువకు వెళ్లి మేడిగడ్డ నుంచి నీటిని పైకి ఎత్తిపోసి, వరదలు వస్తే మళ్లీ దిగువకు వదులుతున్నారు. ఇది ఎత్తిపోతలు కాదు. తిప్పిపోతల పథకం. తెలంగాణ ఏర్పడే నాటికి ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పనులు చేపట్టగా 2016 నాటికి రూ.11,679 కోట్లు వ్యయం చేశారు. అయినా ఆ ప్రాజెక్టును మార్చారు. మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యానికి ప్రధాన కారకులు కేసీఆర్, హరీశ్‌రావులే. 2018 వరకు నీటిపారుదలశాఖ మంత్రిగా ఉండి ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకు హరీశ్‌రావు ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాల్సింది పోయి ఎదురుదాడికి దిగుతున్నారు. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని ఏ రోజూ కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) చెప్పలేదు. నీటిపారుదలపై మీరు చేసిన అప్పులకు ఏటా రూ.16 వేల కోట్ల వడ్డీ కట్టాల్సి వస్తోంది. కాళేశ్వరం పంపుహౌసులన్నీ నడిపిస్తే ఏటా రూ.10 వేల కోట్ల విద్యుత్తు బిల్లు వస్తుంది. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించి ఉంటే రూ.వెయ్యి కోట్ల విద్యుత్తు బిల్లు వచ్చేది. మీ తప్పుడు నిర్ణయాలతో రాష్ట్రంపై శాశ్వతంగా ఆర్థిక భారం పడింది" అని ఉత్తమ్ పేర్కొన్నారు.

# చాట్ జీపీటీ వాడకంలో.. భారత్ నంబర్ 1




వాడకం అంటే మనవాళ్లదే. రెండేళ్ల క్రితం అందుబాటులోకి వచ్చిన 'చాట్‌జీపీటీ' భారతీయులకు అత్యంత ఇష్టమైన యాప్‌గా అవతరించింది. చాట్‌జీపీటీ వినియోగంలో ప్రపంచంలో 13.5% మంది యూజర్లతో భారత్ అగ్రస్థానంలో నిలిచింది. అమెరికాను కూడా వెనక్కి నెట్టి ఔరా అనిపించింది. చాట్‌జీపీటీ వినియోగదారుల సంఖ్య భారత్‌లో 10.8 కోట్లకు చేరుకుంది. దీన్ని బట్టి భారతీయుల జీవితాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఎలా మమేకం అయిపోయిందో అర్థం చేసుకోవచ్చు. టెక్నాలజీ వాడకంలో మనవాళ్లను కొట్టేవారే లేరని మరోసారి నిరూపితమైంది. చాట్‌జీపీటీ యూజర్లలో భారతీయులు నంబర్‌వన్‌గా నిలిచారు. అమెరికా కూడా మన తరవాతే ఉంది. యూఎస్ వాటా 8.9% మాత్రమే. ఇండోనేసియా 5.7, బ్రెజిల్ 5.4, ఈజిప్ట్ 3.9, మెక్సికో 3.5, పాకిస్తాన్ 3, జర్మనీ 3, ఫ్రాన్స్ 2.9, వియత్నాం 2.6% వాటాతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఏఐ ఆధారిత ఈ చాట్‌బాట్ సాంకేతిక నిపుణులకు మాత్రమే పరిమితం కాలేదు. విద్యార్థులు, కంటెంట్ క్రియేటర్స్‌కు తోడు సామాన్యులూ మన దేశంలో తెగ వాడేస్తున్నారు. హెూంవర్క్‌లో సహాయం, మనసుకి నచ్చిన వారికి సందేశం, కావాల్సిన సమాచారాన్ని సేకరించడం, కంటెంట్ క్రియేషన్ .. అవసరం ఏదైనా అమెరికన్ కంపెనీ రూపొందించిన ఈ చాట్‌బాట్ వేగంగా భారత్‌లో విస్తరిస్తోందని క్వీన్ ఆఫ్ ది ఇంటర్నెట్‌గా ప్రసిద్ధి చెందిన విశ్లేషకురాలు, వెంచర్ క్యాపిటలిస్ట్ మేరీ మీకర్ తన '2025 ఏఐ ట్రెండ్స్' నివేదికలో తెలిపారు. అంతేగాక చైనా తయారీ ఏఐ చాట్‌బాట్ 'డీప్‌సీక్' వినియోగంలోనూ భారతీయులు మూడో స్థానంలో నిలిచారు. ప్రపంచ వినియోగదారుల్లో 6.9 శాతం మంది మనదేశం నుంచే ఉన్నారు. 33.9% వాటాతో చైనా, 9.2%తో రష్యా టాప్%–%2లో ఉన్నాయి. డీప్‌సీక్ మొత్తం వినియోగదార్ల సంఖ్య 5.4 కోట్లు.

**తెలుగులోనూ వినియోగం..**

ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య భారీగా పెరగడం, బలమైన, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిశ్రమ, డిజిటల్ పరివర్తనకు ప్రభుత్వ మద్దతు, ప్రాంతీయ భాషలపై దృష్టి పెట్టడం వంటి వివిధ అంశాలు ఏఐ వినియోగంలో ఈ పెరుగుదలకు కారణమని నివేదిక వెల్లడించింది. చాట్‌జీపీటీ తెలుగు, హిందీ, మలయాళం, తమిళం వంటి అనేక భారతీయ భాషలను సపోర్ట్ చేస్తుంది. అంటే మనకు కావాల్సిన సమాచారాన్ని తెలుగులోనూ అందిస్తుందన్నమాట. స్మార్ట్‌ఫోన్లు అందుబాటు ధరల్లో లభించడం, ఇంటర్నెట్ వేగం దూసుకెళ్లడం కూడా చాట్‌జీపీటీ వాడకం అధికం కావడానికి ముఖ్యమైన కారణంగా చెప్పవచ్చు.

**రోజుకు 100 కోట్లకుపైగా..**

చాట్‌జీపీటీ వేదికగా రోజుకు 100 కోట్లకుపైగా సర్చెస్ నమోదవుతున్నాయంటే నోరెళ్లబెట్టాల్సిందే. వార్షిక సర్చెస్ 36,500 కోట్లకు చేరుకోవడానికి గూగుల్‌కు 11 ఏళ్ల సమయం పడితే.. చాట్‌జీపీటీ ఈ మైలురాయిని 5.5 రెట్లు వేగంగా రెండేళ్లలోనే అందుకుంది. 2022 నవంబర్ 30న రంగ ప్రవేశం చేసిన చాట్‌జీపీటీ ప్రపంచాన్ని నివ్వెరపరిచింది. ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది వినోదం, ఆటల కోసం కాకుండా నేర్చుకోవడానికి, రాయడానికి, కోడింగ్ కోసం, కంటెంట్ క్రియేట్ చేయడానికి దీనిని ఉపయోగిస్తున్నందున ప్రజాదరణ విపరీతంగా పెరిగింది. చాట్‌జీపీటీకి అంతర్జాతీయంగా 80 కోట్ల మంది నెలవారీ యాక్టివ్ యూజర్లున్నారు. 21 నెలల క్రితంతో పోలిస్తే చాట్‌జీపీటీ యాప్‌లో మూడు రెట్లు ఎక్కువ సమయాన్ని యూజర్లు వెచ్చిస్తున్నారు.

**చెల్లించేందుకూ సిద్ధం..**

ఇంకా ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. చాట్‌జీపీటీ పెయిడ్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య గణనీయంగా పెరిగి 2 కోట్లు దాటింది. ఈ సంఖ్య సంవత్సరానికి 153 శాతం చొప్పున దూసుకెళుతోంది. ఈ ప్లాట్‌ఫామ్ మాతృ సంస్థ అయిన ఓపెన్ ఏఐకి పెద్ద మొత్తంలో ఆదాయ వనరుగా అవతరించింది. ఏడాదిలోనే ఈ మొత్తం పది రెట్లు పెరిగింది. చాట్‌బాట్ ఒక్కటే కంపెనీకి ఏటా రూ.31,709 కోట్ల ఆదాయాన్ని అందిస్తోంది. ఎక్కువ మంది యూజర్లు మెరుగైన ఫీచర్ల కోసం చెల్లించేందుకు వెనుకాడడం లేదు.

**డెస్క్‌టైమ్ అధ్యయనం ప్రకారం..**

ఏఐ జోరులో భారత్ అగ్రగామిగా కొనసాగుతుందనడంలో సందేహం లేదు. ఈ ధోరణి కారణంగా దేశం నుంచి మరిన్ని ఏఐ స్టార్టప్‌లు ఉద్భవించడానికి దారితీసే అవకాశం ఉంది. డెస్క్‌టైమ్ అధ్యయనం ప్రకారం 92.2% భారతీయ కార్యాలయాలు తమ రోజువారీ కార్యకలాపాలలో చాట్‌జీపీటీ వినియోగాన్ని అనుమతించాయి. చాట్‌జీపీటీని స్వీకరించడంలో అమెరికా కంటే భారత్ చాలా ముందుంది. యూఎస్ కార్యాలయాలలో 72.2% మాత్రమే చాట్‌జీపీటీని ఉపయోగిస్తున్నాయి.

# ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్



**ఛత్తీస్‌గఢ్:** బీజాపూర్‌లోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రత బలగాల కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. తెలుగు నేతలే టార్గెట్‌గా ఆపరేషన్ కొనసాగుతుంది. మూడో రోజు మరో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. వారి మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటన స్థలంలో రెండు ఏకే 47 రైఫిళ్లు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇంద్రావతి టైగర్ రిజర్వ్‌లో మూడు రోజులుగా మావోయిస్టులకు, భద్రత బలగాలకు మధ్య ఎదురు కాల్పులు జరుగుతున్నాయి. భద్రత బలగాల హిట్ లిస్టులో తెలంగాణ ప్రాంతానికి చెందిన కీలక నేతలు బండి ప్రకాష్, దామోదర్, మల్లోజుల వేణుగోపాల్, రామన్న, వాసుదేవరావు ఉన్నారు. మరోవైపు మావో కీలక నేతలు బండి ప్రకాష్ , దిలీప్‌లకు ప్రాణహాని ఉందని పౌర హక్కుల సంఘాల నేతలు అంటున్నారు. ఎన్‌కౌంటర్ పేరుతో హతమార్చే ప్రమాదం ఉందని పౌర హక్కుల సంఘం నేతలు చెబుతున్నారు. కొద్దిరోజుల క్రితం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్ర నేతలు నంబాల కేశవరావు, సుధాకర్ ప్రాణాలు కోల్పోయారు. నిన్న జరిగిన ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ రాష్ట్ర కమిటీకి చెందిన మైలారపు ఆడేళ్లు అలియాస్ భాస్కర్ ప్రాణాలు కోల్పోయారు. ఈ నెల 5 నుంచి జరుగుతున్న ఎదురు కాల్పుల్లో మొత్తం ఏడుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు బీజాపూర్ ఎస్పీ వెల్లడించారు. మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇందులో ఐదుగురు మావోయిస్టుల మృతదేహాలను గుర్తించాల్సి ఉందన్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి రెండు ఏకే 47 రైఫిళ్లు సహా పెద్ద ఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు. ఎన్ కౌంటర్ జరిగిన ప్రదేశంలో సెర్చింగ్ జరుగుతుంది. పాము కాటు, తేనెటీగల దాడిలో కొందరు జవాన్లు అస్వస్థతకు గురయ్యారు. డీహైడ్రేషన్‌తో మరి కొందరు జవాన్లకు అస్వస్థతకు గురయ్యారు. బలగాల ఆపరేషన్ ముగిసిన తర్వాత సమగ్ర సమాచారం తెలియ చేస్తామని బీజాపూర్ ఎస్పీ పేర్కొన్నారు.

# సింధూ జలాల ఒప్పందం పునరుద్ధరించండి

## భారత్‌ను అభ్యర్థిస్తూ నాలుగు లేఖలు రాసిన పాకిస్థాన్



**న్యూఢిల్లీ :** పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసిన విషయం తెలిసిందే. ఆ ఒప్పందంపై పునరాలోచన చేయాలని పాకిస్థాన్ కోరుతోంది. ఇప్పటికే ఇండియాకు నాలుగు లేఖలు కూడా రాసినట్లు తెలుస్తోంది. సింధూ నదికి చెందిన నీళ్లు ఇండియా అడ్డుకున్న నేపథ్యంలో.. పాకిస్థాన్‌లో నీటి సంక్షోభం మొదలైనట్లు కొన్ని వర్గాల ద్వారా తెలుస్తోంది. ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేస్తూ సింధూర్ ఆపరేషన్ చేపట్టిన తర్వాత కూడా ఇండస్ వాటర్ ట్రీటీపై పాకిస్థాన్ లేఖ రాసినట్లు చెబుతున్నారు. ఉగ్రవాదం, వాణిజ్యం ఒకే విధానంగా ఉండడం కుదరదని ఇండియా తేల్చింది. రక్తం, నీళ్లు కూడా ఒకే చోట ప్రవహించదన్నారు. సిందూ జలాల ఒప్పందాన్ని పరస్పర విశ్వాసం, స్నేహం ఆధారంగా రూపొందించారు. కానీ సీమాంతర ఉగ్రవాదానికి పాల్పడుతున్న పాకిస్థాన్ చర్యలను భారత్ ఖండిస్తోంది. పాకిస్థాన్ నీటి వనరుల శాఖ కార్యదర్శి సయ్యిద్ అలీ ముర్తాజా ఆ లేఖలను .. కేంద్ర జలశక్తి మంత్రిత్వ కార్యాలయానికి పంపినట్లు స్పష్టం అవుతున్నది. ఆ లేఖను మళ్లీ విదేశాంగ కార్యాలయానికి పంపారు. నీటి సంక్షోభాన్ని పరిష్కరించకుంటే ఆకలితో చస్తామని, సింధూ పరివాహక ప్రాంతం తమకు జీవాధారం అని, మూడో వంతు నీళ్లు తమకు దేశం బయటి నుంచి వస్తోందని, సిందూ బేసిన్‌పై 10లో 9 మంది ఆధారపడుతారని, 90 శాతం పంటలు ఆ జలాలపైనే ఆధారపడుతాయని, పవర్ ప్రాజెక్టులు, డ్యామ్‌లు అన్నీ సింధూ నదిపైనే కట్టారని, మాపై వాటర్ బాంబు పడినట్లు ఉందని, దాన్ని త్వరగా డిఫ్యూజ్ చేయాలని ఇటీవల పాకిస్థాన్ సేనేటర్ సయ్యిద్ అలీ జాఫర్ తెలిపారు. సింధూ, జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లజ్ నదులకు చెందిన నీటిని వాడుకునేందుకు 1960లో ఇండస్ వాటర్ ట్రీటీని ఏర్పర్చుకున్నారు.

## రాహుల్.. ఏం మాట్లాడుతున్నారో మీకైనా తెలుస్తోందా?



**ముంబయి**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఉద్దేశిస్తూ కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. దీంతో ఆయనపై భాజపా తీవ్ర విమర్శలు చేస్తోంది. తాజాగా రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ స్పందించారు. రాహుల్‌పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. "రాహుల్ గాంధీ రాష్ట్ర ఓటర్లను అవమానించారు. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా. క్షేత్రస్థాయిలోని వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలి. తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడం ఆయన అలవాటుగా మార్చుకున్నారు. తాను ఏం మాట్లాడుతున్నారో అతడికైనా అర్థం అవుతోందా..? తప్పుడు ప్రచారం మానుకోకపోతే ఆయన పార్టీ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది. వారి తీరు ఇలాగే కొనసాగితే ఎప్పటికీ గెలవలేరు. ఈ విషయాన్ని రాహుల్ అర్థం చేసుకోవాలి. ఇకనైనా మేలుకోండి. గతంలో ఆయన చేసిన అసత్య ప్రచారంపై స్పందించిన ఎన్నికల కమిషన్ సాక్ష్యాధారాలతో అవన్నీ అసత్యాలని నిరూపించింది. గత ఎన్నికల ఓటర్ల జాబితాను తాజాగా విడుదల చేసింది. అసత్యాలు మాని ప్రజలకు మంచి చేసేందుకు కృషి చేయండి" అని ఫడణవీస్ సూచించారు. కాగా.. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కమలం పార్టీ మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడిందని రాహుల్ గాంధీ ఆరోపించారు.

**మ్యాచ్‌ఫిక్సింగ్ అంటూ రాహుల్ గాంధీ పోస్టు.. తీవ్రంగా స్పందించిన భాజపా**

నకిలీ ఓటర్ల నమోదు, పోలింగ్‌లో అవకతవకలు, ఆధారాలను దాయడం వంటి చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. భాజపా ఎందుకు అలా ప్రవర్తించిందో అర్థం చేసుకోవడం పెద్ద కష్టం కాదని.. రిగ్గింగ్ అనేది మ్యాచ్ ఫిక్సింగ్ లాంటిదని వ్యాఖ్యానించారు. మోసం చేసే పార్టీ ఆటలో గెలవొచ్చు.. కానీ అలాంటి విజయం వ్యవస్థలను దెబ్బతీస్తుందని రాహుల్ అన్నారు. మహారాష్ట్ర వలే బిహార్‌లోనూ అదే పరిస్థితి పునరావృతం కానుందని విమర్శించారు. దీనిపై స్పందించిన భాజపా రాహుల్‌కు కౌంటర్ ఇచ్చింది.

## సబ్‌కమిటీ కంటే ముందే మేడిగడ్డకు అనుమతి

**హైదరాబాద్**

కాళేశ్వరం వివాదంలోకి తనను అనవసరంగా లాగుతున్నారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. మాజీ మంత్రి, భాజపా ఎంపీ ఈటల రాజేందర్ కాళేశ్వరం కమిషన్ ముందు అబద్ధాలు చెప్పారని, ఆయన చెప్పినట్లు మంత్రివర్గ ఉపసంఘానికి, కాళేశ్వరానికి సంబంధం లేదని తుమ్మల పేర్కొన్నారు. కాళేశ్వరంపై మంత్రివర్గ ఉపసంఘం ఎప్పుడూ నివేదిక ఇవ్వలేదని, అసలు కాళేశ్వరం ప్రాజెక్టే మంత్రిమండలి ఆమోదం పొందలేదన్నారు. శనివారం సచివాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. "కమిషన్ ఎదుట ఈటల ఇచ్చిన వాంగ్మూలం పూర్తిగా అవాస్తవం. ఆయన అనాలోచితంగా చెప్పారా? లేదంటే ఆ రకంగా చెప్పాల్సిన పరిస్థితులు దాపురించాయా? నా 43 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎక్కడా తప్పు చేయలేదు. ఈటల చెప్పిన సబ్ కమిటీ కాళేశ్వరం నిర్మాణం కోసం వేసింది కాదు. 2016 మార్చి 1న అప్పటి భారాస ప్రభుత్వం మేడిగడ్డ నిర్మాణానికి అనుమతులిస్తూ జీవోను జారీ చేసింది. ఆ తర్వాత 15 రోజులకు 2016 మార్చి 15న.. ప్రాణహిత, దేవాదుల, కంతనపల్లి, దుమ్ముగూడెం తదితర పెండింగ్ ప్రాజెక్టుల రీ ఇంజినీరింగ్‌పై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటైంది. ఆ ఉపసంఘంలో హరీశ్‌రావు, ఈటల, నేను ఉన్నాం. ఈ కమిటీ కాళేశ్వరం గురించి ఎలాంటి నివేదిక ఇవ్వలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశం మంత్రిమండలి వద్దకు రాలేదు. ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌తో మాత్రమే ఆ పనులు జరిగాయి. ప్రాజెక్టు నిర్మాణం చేపట్టిన మూడేళ్ల తర్వాత సవరించిన అంచనాలు మాత్రమే క్యాబినెట్ ముందుకు వచ్చాయి. ఇన్ని అబద్ధాలు చెప్పాల్సిన అవసరం ఈటలకు ఎందుకు వచ్చిందో, తప్పును ఎందుకు తన భుజాల మీదకు వేసుకోవాల్సి వచ్చిందో ఆయన స్పష్టం చేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టు.. క్యాబినెట్ ఉమ్మడి నిర్ణయం అని హరీశ్‌రావు చెప్పడం సరికాదు. దీనికి సంబంధించిన జీవోలు, ఆనాడు ఉపసంఘంగా మేం ఇచ్చిన నివేదికలు అన్నీ నా వద్ద ఉన్నాయి. వీటన్నింటినీ సుమోటోగా జస్టిస్ ఘోష్ కమిషన్ దృష్టికి తీసుకెళతాను" అని తుమ్మల తెలిపారు.

## ఖరీఫ్‌కు యూరియా కొరత


**హైదరాబాద్**



వానాకాలం (ఖరీఫ్) పంటల సీజన్ వచ్చేస్తోంది. రాష్ట్రంలో మాత్రం యూరియా సహా ఇతర ఎరువులకు తీవ్ర కొరత నెలకొంది. రాష్ట్రానికి కోటా మేరకు ఎరువులను కేంద్రం సరఫరా చేయకపోవడం వల్లే ఈ సమస్య నెలకొంది. ఏప్రిల్, మే నెలల్లో చేసిన ఎరువుల సరఫరాలోనూ కేంద్రం కోత విధించింది. ఫలితంగా ఖరీఫ్ సమీపిస్తుండటంతో ప్రధానంగా యూరియా విషయంలో ఆందోళన నెలకొంది. వాస్తవానికి ప్రస్తుత వానాకాలం సీజన్ కోసం 9.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం. ఇంతే నిల్వను కేంద్రం కేటాయించింది. అయితే ఏప్రిల్‌లో సరఫరా చేయాల్సిన 1.7లక్షల టన్నుల్లో 1.22లక్షల టన్నులు, మే నెలలో రావాల్సిన 1.6లక్షల టన్నుల్లో.. కేవలం 94 వేల టన్నులనే సరఫరా చేసింది. ఈ మేరకు రాష్ట్రానికి సరఫరాచేసింది 2.08 లక్షల టన్నుల యూరియానే. నిరుడు ఇదే సమయానికి రాష్ట్రంలో 5.5లక్షల టన్నుల యూరియా అందుబాటులో ఉండగా.. ప్రస్తుతం 3.78లక్షల టన్నులు మాత్రమే అందుబాటులో ఉంది. అంటే దాదాపు 1.72లక్షల టన్నుల యూరియా తక్కువగా ఉంది. ఇప్పటికే 0.58లక్షల టన్నుల యూరియా విక్రయాలు జరిగాయి. ఇంకా 6.02 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని గణాంకాలు చెబుతున్నాయి. డీఏపీ 2.40లక్షల టన్నులు అవసరం ఉండగా, ఇప్పటివరకు 0.90 లక్షల టన్నులే అందుబాటులో ఉంది. ఇందులో 0.21 లక్షల టన్నులు ఇప్పటివరకు అమ్ముడైంది. గణాంకాల ప్రకారం డీఏపీకి 1.50 లక్షల మెట్రిక్ టన్నులు కొరత ఉంది. కాంప్లెక్స్ ఎరువులు 10లక్షల టన్నులు అవసరంకాగా, కేవలం 3.61 లక్షల మెట్రిక్ టన్నులే అందుబాటులో ఉన్నాయి.. మరో 6.39 లక్షల టన్నులు కావాల్సి ఉంది. రాష్ట్రంలో ఎరువుల కొరతకు కేంద్రమే కారణమని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. వానాకాలం సీజన్‌కు కేటాయించిన ఎరువులను.. కోటా మేరకు పంపడంలేదని, ఇది వ్యవసాయ అవసరాలకు సరిపోదని తెలుపుతూ కోటా ప్రకారం రాష్ట్రానికి ఎరువులను పంపాలని కోరుతూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి లేఖలు రాస్తున్నారు.

# సాహితీ వాచస్పతి దాశరథి

తెలుగు జాతి గర్వించదగిన సాహితీవేత్త దాశరథి రంగాచార్య. అయన చేసిన బహుముఖ రచనలు అనన్య సామాన్యాలు. అసాధారణ మేథో సంపత్తికి ప్రతిరూపాలు. రంగాచార్య రచనల్లో తెలంగాణదనం నిండుగా పరుచుకొని ఉంటుంది. ప్రగతి శీల భావం ఉప్పొంగుతుంది. వేద విజ్ఞానం ఆధ్యాత్మికతను తట్టి లేపుతుంది. తెలంగాణ గ్రామీణ జన జీవనం సాక్షాత్కారిస్తుంది. అందుకే తెలంగాణ ప్రజలు, పోరాట యోధులు, తీవ్రవాదులు, పీడిత తాడిత ప్రజలు, నిరంకుశ పాలన బాధితులు, చరిత్రకారులు, చివరకు భాగవతోత్తములు... ఒక్కొక్కరికీ ఒక్కొక్క రీతిలో ఆత్మీయ రచయితగా నిలిచారు. ఆయన రచయిత, జీవిత చరిత్రకారుడు మాత్రమే కాదు. తెలుగు, సంస్కృతం, ద్రావిడం, హిందీ, ఉర్దూ, ఇంగ్లీషు భాషలలో గొప్ప పండితుడు, కవి, విమర్శకులు, నాటకకర్త. గొప్ప వక్త. ఏ అంశాన్నైనా అలవోకగా అవలీలగా వీనులకు ఇంపుగా చెప్పగలిగిన వ్యాఖ్యాత. తొలితరం ఉద్యమ రచయిత, తెలంగాణ అజ్ఞాత సాయుధ పోరాట యోధుడు. దాశరథి రంగాచార్యులు 1928, ఆగస్టు 24 న నాటి మహబూబా బాదు జిల్లా, చిన్నగూడూర్ మండలం, చిన్నగూడూర్ లో విద్వాన్ వెంకటాచర్య– శ్రీమతి వెంకటమ్మ దంపతులకు జన్మించారు. పుట్టింది పండిత కుటుంబమే అయినా అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు దాశరథి. ఆయన అగ్రజుడు దాశరథి కృష్ణమాచార్యుల నుండి అభ్యుదయ, విప్లవ భావాలను అలవర్చుకున్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఇద్దరూ కలిసి పనిచేశారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా పోరాడారు. తెలంగాణ ఉద్యమ జీవితాన్ని సాహిత్య రూపంలో ప్రజలకు అందించారు రంగాచార్య. తెలంగాణ చరిత్ర, ఉద్యమాలు, ప్రజల జీవితం, సాహిత్యం, సంస్కృతి.. ఇలా తెలంగాణకు సంబంధించిన అన్ని అంశాలను రచనల్లో స్పృశించిన సాటిలేని మేటి రచయిత ఆయన. మూడు కావ్యేతిహాసాలను – శ్రీమద్రామాయణము, శ్రీమదాంధ్ర మహాభారతము, శ్రీమ ద్భాగ వతము, వేదాలు – ఋగ్వేదము, కృష్ణ యజుర్వేదము, శుక్ల యజుర్వేదము, సామవేదము, అథర్వణవేదము ఓకే ఒక్కరుగా సంస్కృతం




నుంచి వ్యాఖ్యాన సహితంగా ప్రతికృతి చేసిన ఏకైక రచయిత దాశరథి. ఆరవ తరగతి చదువుతున్నప్పుడే తోటి విద్యార్థులను కూడగట్టి నిజాంకు వ్యతిరేకంగా సమ్మె చేశారు. నిజాం రాజ్యం ఆచంద్రార్కం నిలిచి ఉండాలని పాఠశాలల్లో చేసే ప్రార్థన, తాను చేయడానికి రంగాచార్య నిరాకరించి, నిబంధన మేరకు వారి లాగే కుచ్చు రూమీ టోపీ ధరించడానికి తిరస్కరించి బడి నుండి బహిష్కృతులు అయినారు. ఎక్కడా చదువు కాకుండా నిజాం ప్రభుత్వం ఫర్మానా జారీ చేసింది కూడా. పోలీసు నిర్బంధం, చిత్రహింసల నుంచి తప్పించుకుని అజ్ఞాతంలోకి వెళ్ళి నిజాం వ్యతిరేక పోరాటం క్రియాశీలంగా జరిపారు. తర్వాత నిజాం ప్రభుత్వం వారంటు జారీ చేసినా, రంగాచార్య జాడ కనుక్కోలేక పోయింది. నేరుగా సాయుధ పోరాటంలో పాల్గొన్నారు. పగలు బడిలో పిల్లలకు పాఠాలు చెబుతూనే, రాత్రుళ్లు రైతు కూలీలకు ఉద్యమ బోధ చేసేవారు.

తొలి నవల 'చిల్లరదేవుళ్లు'ను 1969లో వెలువరించారు. ఈ నవల 1974లో చలన చిత్రంగా వచ్చింది. 'చిల్లరదేవుళ్లు' 1938కి పూర్వపు తెలంగాణ ప్రజల జీవనాన్ని చిత్రిస్తే, తెలంగాణ సాయుధ పోరాటంలోని 1942–48 సంవత్సరాల మధ్య కాలాన్ని 'మోదుగు పూలు' నవల వర్ణిస్తుంది. చిల్లరదేవుళ్లు', 'మోదుగు పూలు' వంటి నవల్లో తెలంగాణ పలుకుబడులను – నుడికారాన్ని పలికించారు. స్వాతంత్ర్యం తరువాత రెండు దశాబ్దాల సుదీర్ఘ కాలాన్ని 'జనపదం' నవలలో చిత్రించారు. బుద్ధుని జీవిత చరిత్రను 'బుద్ధ భానుడు' పేరుతో అపురూ పమైన రచనను 2010 సంవత్సరంలో వెలువరించారు. 1994లో హరివంశ సహిత 'మహా భారతం' రచించారు. 1940ల్లో కోల్ కతాలో వచ్చిన కరువు రక్కసి గురించి ప్రఖ్యాత భారతీయ ఆంగ్ల రచయిత భవానీ భట్టాచార్య రాసిన నవల ఎవ ఎఫ్లశీ తీఱఎవం ఇా 'అస్త్రవతీ' ను 'దేవుని పేరిట' పేరుతో తెలుగులో అనువదించారు. తొలినాళ్ళలో రంగాచార్య పిల్లలకోసం 'వివేకనందుడు', 'మహాత్ముడు', 'కాళిదాసు' అనే మూడు నాటకాలు రచించారు. 1974లో 'శ్రీ వేంకటేశ్వర లీలలు' రచించారు. వేదాలు సామాన్యుడికి సైతం అందించాలనే ఆలోచనతో 70 ఏళ్ళ వయస్సులో బృహత్ కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. విస్తృత సాహిత్యాన్ని సరళమైన తెలుగులోకి తేవడం, ముద్రణ, పంపిణీ, వ్యాప్తి కళ్ళార చూడడం రంగాచార్య చేసిన శ్రమఫలం, చేసుకున్న అదృష్టం. ఒక జీవితకాలంలో ఇంత చేసినవారు, ఎదిగినవారు మరొకరులేరు. తెలంగాణ జీవితాన్ని లోకానికి తెలియ జెప్పాలనే చారిత్రక దృష్టితో, దృఢ సంకల్పంతో, తెలంగాణ మీద అభిమానంతో, అందమైన శైలిలో రచనా వ్యాసంగాన్ని ఆయన సాగించారు. 1951లో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించారు. తరువాత 1957లో సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో చేరి, ఉద్యోగం చేస్తూనే బీఏ, ఎల్ఎల్బీ చేశారు. 32 సంవత్సరాల పాటు పనిచే చేసి, 1988లో అసిస్టెంట్ కమిషనర్గా ఉద్యోగ విరమణ చేశారు. రంగాచార్య 2015 జూన్ 8వ తేదీన కన్ను మూశారు.

# సముద్ర కాలుష్యాన్ని నివారించాలి

మానవజీవితం నీటితో ముడిపడి ఉన్నది. జీవులు ధ్భవించింది, పరిణ మించింది నీటి ఆధారంగానే. ప్రపంచం మొత్తం మహాసముద్రాల బలం మీదనే ఉందని మనకు ఇప్పటికే తెలుసు, భూమిలో 70 శాతం మహా సముద్రాలు ఉన్నాయి. మహా సముద్రాలు మన జీవితాన్ని మాత్రమే కాకుండా మొత్తం భూమి, పర్యావరణాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. భూమిపై లభించే మొత్తం నీటిలో 97 శాతం మహా సముద్రాలలో ఉంది. మనం ఊపిరి పీల్చు కోవాల్సిన ఆక్సిజన్లో 70 శాతం మహా సముద్రాల ద్వారా ఉత్పత్తి అవుతుంది. జీవుల శరీరములో 70–80 శాతము నీరే ఉంటుంది . సముద్ర సంపదను తన ఆర్థిక ప్రగతికి పునాదిగా మార్చుకున్నాడు మనిషి. నేడు ఒక అంచనా ప్రకారము ప్రపంచ జనాభా లో 25% సముద్రతీర ప్రాంతాలలోనే నివసిస్తున్నారు. నీరులేనిది జీవుల మనుగడ ఉండదు ... ఏప్రాణీ బ్రతకదు. సాగర జీవసంపద విశేషమైనది. సాగరంలో దొరికే జీవ సంపదలో ప్రధాన స్థానము చేపలదే. తరువాత తాబేళు , తిమింగళాలు, సీల్సు, మున్నగు నవి. సముద్ర తీరాన్ని ఆధారముగా చేసుకొని లభించే పక్షిజాతి అనేకము. ఇవి కాక కోరల్స్, మత్యాల నిచ్చే ఆల్చిప్పలు మున్నగునవి. సముద్రంలో పనికిరాని పదార్థము లేదు. ఆ వైద్యపరంగా వాడుతారు. సముద్రాలలో గ్యాస్ లభిస్తుంది. ప్రపంచ సముద్ర దినోత్సవం ప్రతి ఏటా జూన్ 8న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించ బడుతుంది. సముద్ర రక్షణ గురించి ప్రజల్లో అవగాహన పెంచడం కోసం ఈ దినోత్సవాన్ని జరుపు కుంటున్నారు. 1992 లో బ్రెజిల్ లోని రియోడి జనీరోలో ధరిత్రి సదస్సు జరిగింది. ఆ సందర్భముగా సముద్రాలమీద అవగాహన పెంచాలని నిర్ణయించారు. నాటి వరకు తుఫాన్ లును మాత్రమే చూసిన తీర ప్రజలకు 2005 లో వచ్చిన సునామీ %ౌ%.. అది సృష్టించిన బీభత్సం తర్వాత ఇక సాగర దినోత్సవం ద్వారా సముద్రాల మీద ప్రజల ఆలోచనలను మార్చాల్సిన అవసరము ఉందని తీర్మానించుకున్నారు. 2008 లో ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానం ద్వారా 2009 నుండి ప్రపంచ సాగర దినోత్సవ నిర్వహణ ప్రారంభ మైంది. నాటి నుండి ప్రతియేటా జూన్ 08 న " సముద్ర/ సాగర దినోత్సవం" గా జరుపు కుంటున్నారు. ప్రపంచ సముద్ర దినోత్సవం" మహా సముద్రాలు సంబంధిత విషయాలు, ఆహార భద్రత, జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యత, సముద్ర వనరులు వినియోగం, వాతావరణ మార్పు మొదలైన వాటి యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి ప్రజలకు అవగాహన కల్పిస్తుంది. ఇంటర్నేషనల్ హైడ్రోగ్రాఫిక్ ఆర్గనైజేషన్ వారు జలభాగాన్ని మొత్తం ఐదు మహాసముద్రాలు గా విభజించారు. ఐదు మహా సముద్రాలతో కలిసి మొత్తం 100 నుండి 110 సముద్రాలను గుర్తించ వచ్చును. వీటిలో అట్లాంటిక్ లో అత్యధికంగా 40, ఫసిఫిక్ లో 33, ఆర్కిటిక్ లో 17, అంటార్కిటిక్ లో 11, హిందూమహా సముద్రములో 9 ఉ న్నాయి. భూగోళము మీద మూడింట రెండు వంతులు మేర సముద్రము ఆవరించి వుంది. విస్తారమైన ఉప్పునీటి భాగాన్నే సముద్ర మంటారు. మానవులు వినియోగించే అధిక శాతం ప్రోటీన్లు సముద్ర జీవులైన చేపలు, రొయ్యలు మొదలగు మత్స్యసంపద ద్వారా



వస్తున్నదే. వాతావరణంలో మార్పులను మానవ నివాసానికి అనుకూల ముగా మారుస్తున్నది సముద్రాలే. మానవులకు నీటివనరులను అందించే వర్షాలు కురిసేది సముద్ర జలాలు నీరు ఆవిరవడంవలనే. గాలి విస్తున్నది. ఉష్ణోగ్రతను నియంత్రిస్తున్నది సముద్రాలే. మనిషి సహజ వాయువు, ముడి చమురు నిక్షేపాలును సముద్ర గర్భము నుండే పొందుతున్నారు. సముద్ర జీవులను ఆహార, ఔషధ తయారీ లో వినియోగించడం జరుగుతుంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ వాణిజ్యంలో 80% ప్రజలకు మరియు సమాజానికి అంతర్జాతీయ షిప్పింగ్ ఉపయోగ పడుతుంది. మహా సముద్రాలైనా, సముద్రాలైనా వాటికుండే ప్రత్యేక లక్షణం నిరంతర చలనం. సముద్ర జలాలు ఒక్క క్షణము కూడా నిలకడగా ఉండవు. నిరంతరం ఏర్పడే అలలు అంతు చిక్కని లోతు సముద్ర జలాల ప్రత్యేకతలు. సూర్య చంద్రుల ఆకర్షణ శక్తి వల్ల సముద్రపు నీరు పైకి లేస్తుంది. అలా లేచిన నీటిని భూమి ఆకర్షణ శక్తి తనవైపు ఆకర్షిస్తుంది. అందువల్ల ఆ నీరు క్రమంగా ఒక అల రూపంలో సముద్రతీరం వైపు సాగుతూ వస్తుంది. సముద్రాలు, మహా సముద్రాలు, చిన్న నీటి వస్తువులు భూమిపై జీవనానికి ఆధారం. అవి లేకుండా ఆధునిక నాగరికత అసాధ్యం. మానవుడు సముద్రాలను చాలా చక్కగా ఉపయోగిస్తాడు. నీటి ఉ ఉపరితలంపై పదివేల నౌకలు ప్రయాణిస్తాయి, సైనిక జలాంత ర్గాములు నీటి కింద ఉన్నాయి. ప్రతిరోజూ వేలాది టన్నుల చేపలను లోతుల నుండి తీసి, సముద్రపు అడుగుభాగం నుండి చమురు బయటకు పంపుతారు. నీటి ఉపరితలంపై ఏదైనా పరికరాల పని ఎగ్జాస్ట్ వాయువుల ఉద్గారంతో పాటు, తరచూ వివిధ సాంకేతిక ద్రవాల లీకేజీతో కూడి ఉంటుంది. ఉదాహరణకు, ఇంధనం. అదనంగా, వ్యవసాయ క్షేత్రాలకు శుద్ధి చేయడానికి ఉపయోగించే రసాయనాలు, సమీపంలోని విశ్రాంతి గృహాల నుండి మురుగు నీరు మరియు చమురు ఉత్పత్తులు క్రమంగా సముద్రాల లోకి వస్తున్నాయి. ఇవన్నీ చేపల మరణానికి, నీటి రసాయన కూర్పులో స్థానిక మార్పులు మరియు ఇతర అవాంఛనీయ పరిణామాలకు దారితీస్తుంది. నీటి వనరులను నీటిని పొంద టానికి మాత్రమే కాకుండా, రవాణా, పారిశ్రామిక మరియు వైద్య ప్రయో జనాల కోసం కూడా ఉపయోగ పడుతుంది. భూమి యొక్క నీటి వనరులను ఉపయోగించే ప్రక్రియలో, చాలా హాని కలుగు తున్నది. సముద్రాలకు జరిగే ప్రధాన నష్టం కాలుష్యం. ఏదైనా సముద్రా నికి కాలుష్యానికి ప్రత్యేకమైన, స్థిరమైన మూలం ప్రవహించే నదులు. అనేక నగరాల గుండా వెళుతున్న నీరు కాలువలు, నదుల ద్వారా అదనపు కాలుష్యంతో సముద్రాలలో కలుస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా, మిలియన్ల క్యూబిక్ మీటర్ల రసాయనాలు, ఇతర ద్రవ వ్యర్థాలు సముద్రాలలో చేరుతున్నాయి. ప్రస్తుతానికి మానవ అవసరాలకు, అనియంత్రిత చమురు తీయడం సమస్య తీవ్రంగా ఉంది. ఇది సముద్ర జీవులకు కోలుకోలేని నష్టాన్ని కలిగిస్తుంది. అలాగే, కొన్ని జాతుల చేపలు (ప్రధానంగా ట్యూనా చేపల కుటుంబం నుండి) క్లిష్టమైన పరిస్థితిలో ఉన్నాయి, ఎందుకంటే అవి యూ. ఎన్. గణాంకాల ప్రకారం 90% వద్ద పట్టుబడు తున్నాయి. సముద్ర జలం వల్ల లబ్దిపొందు తూన్న మానవుడు తాను కలిగిస్తున్న నష్టం గురించి గాని, సముద్ర జలాలలో వస్తున్న మార్పును అంతగా పట్టించు కోవడంలేదు. తన చర్యల వల్ల కాలుష్యము అధికమై భూతాపము పెరిగి ధృవాలలోని మంచు కరిగిపోతుందని సముద్రమట్టము పెరుగుతుందని గమనించి, మానవుడు మేల్కొనక తప్పదు. నేటి వరకు పర్యావరణమంటే అడవులు, నదుల వరకే అనుకుని వాటికి సంబంధించిన అవగాహన మాత్రమే కల్పిస్తున్న అంతర్జాతీయ సంస్థలు సముద్ర జలాల గురించి ప్రజలకు తెలియ చెప్పాల్సిన అవసరాన్ని గుర్తించాలి.

## బ్రెయిన్ ట్యూమర్‌పై అవగాహన ఏదీ?


ప్రతి సంవత్సరం జూన్ 8ను అంతర్జాతీయ బ్రెయిన్ ట్యూమర్ దినంగా ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశం ప్రజల్లో బ్రెయిన్ ట్యూమర్ పట్ల అవగాహన పెంపు, బాధితులకు మానవీయ మద్దతు కల్పించడం, అలాగే శాస్త్రీయ పరిశోధనలకు ప్రోత్సాహం ఇవ్వడం. జర్మన్ బ్రెయిన్ ట్యూమర్ అసోసియేషన్ 2000వ సంవత్సరంలో ఈ దినోత్సవాన్ని ప్రారంభించింది. అప్పటి నుంచీ ఈ రోజు అనేక మంది జీవితాల్లో ఆశను నింపే ఉద్యమంగా మారింది.బ్రెయిన్ ట్యూమర్ అనేది మెదడులోని కణాలు నియంత్రణ లేకుండా పెరగడం వల్ల ఏర్పడే గడ్డ. ఇవి మెదడులో ఏర్పడిన ప్రాథమిక ట్యూమర్‌లు కావచ్చు లేదా శరీరంలోని ఇతర భాగాల నుంచి మెదడుకు వ్యాపించిన మెటాస్టాటిక్ ట్యూమర్‌లు కావచ్చు. ఈ ట్యూమర్‌లు కొన్ని సార్లు సౌమ్యంగా ఉండవచ్చు (బినైన్), మరికొన్నిసార్లు మెలిగ్నెంట్‌గా మారి ప్రాణాంతకంగా మారుతాయి. అయితే, రెండు రకాల ట్యూమర్లూ మెదడుపై ఒత్తిడిని కలిగించి, మానసిక, శారీరక పనితీరును ప్రభావితం చేయగలవు. బ్రెయిన్ ట్యూమర్ లక్షణాలు చాలా విభిన్నంగా కనిపించవచ్చు. ఉదయపు తలనొప్పులు, మూర్ఛ, జ్ఞాపకశక్తి లోపం, చూపులో మార్పులు, చేతులు కాళ్లలో బలహీనత, నడకలో తడబాటు, మాట్లాడడంలో తేడా, భావోద్వేగాల్లో మార్పులు వంటి సమస్యలు కనిపించవచ్చు.

# లాటిన్ అమెరికా యోధుడు జోస్ ముజికా

ఉరుగ్వే మాజీ అధ్యక్షుడు జోస్ 'పెపె' ముజికా 89వ ఏట 2025 మే 13న మరణించారు. అతడి జీవిత సహచరి, ఉద్యమ సహచరి లూసియా టోపోలన్స్కీ గతంలో గెరిల్లా యోధురాలు, సెనేటర్ కూడా. ఒక గెరిల్లా యోధుడి నుండి దేశాధ్యక్షుడి దాకా కొనసాగిన ముజికా జీవనయానం చాలా ప్రత్యేకమైనది. ఏండ్ల తరబడి ఒంటరిగా ఖైదు జీవితాన్ని అనుభవిం చాడు. ఆ తర్వాత ప్రజల హృదయాలను గెలుచుకున్న నేతగా ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందాడు. ఉరుగ్వేలోని మాంటెవిడియో లో ముజికా 1935 మే 20న జన్మించాడు. వాళ్లది ఒక మధ్యతరగతి కుటుంబం. ఎనిమిదేళ్ళకే తండ్రిని పోగొట్టుకున్నాడు ముజికా. దాంతో తన పొట్ట పోసుకోడానికి అన్ని రకాల పనులనూ చేయాల్సి వచ్చింది. రొట్టెలు ఇళ్ళకు సరఫరా చేయడం నుంచి పువ్వులు అమ్మడం వరకూ రకరకాల పనులు చేశాడు. యుక్తవయస్సు వచ్చాక కొద్దికాలం పాటు మధ్యేవాద–మితవాద పార్టీ అయిన నేషనల్ పార్టీలో పని చేశాడు. ఆ పార్టీ రాజకీయాల పట్ల విముఖత ఏర్పడి ప్రత్యామ్నాయ రాజకీయాల అన్వేషణలో పడ్డాడు. 1959లో జరిగిన క్యూబన్ విప్లవం ముజికాను ఎంతో ఉత్తేజితుడిని చేసింది. 1962లో తన 27వయేటా ఇతరులతో కలిసి ముజికా నేషనల్ లిబరేషన్ మూవ్‌మెంట్ (ఎం.ఎల్.ఎన్–టి) అనే సంస్థను స్థాపించాడు. అది ఒక గెరిల్లా ఉద్యమం. ఉరుగ్వేలోని నియంతృత్వ ప్రభుత్వాన్ని కూలదోయడమే దాని లక్ష్యం. తన విప్లవ జీవిత కాలంలో ముజికా నాలుగుసార్లు పట్టుబడ్డాడు. ఆరుసార్లు తూటాలు శరీరంలోంచి దూసుకు పోయినా బతికాడు. జైలు నుండి రెండు సార్లు తప్పించు కున్నాడు. దీర్ఘకాలం క్రూరమైన నిర్బంధాన్ని తట్టుకున్నాడు. ఉరుగ్వేలోని సైనిక నియంతృత్వ పాలనలో అతడిని దారుణంగా చిత్రహింసలు పెట్టారు. తన పద్నాలుగేండ్ల జైలు జీవితంలో పదేండ్ల పాటు ఒక లోతైన నూతిలో ఒక్కడే నిర్బంధించబడ్డాడు. 1985లో సైనిక పాలన అంతం కావడంతో గెరిల్లా యోధులం దరికీ క్షమాభిక్ష లభించింది. దాంతో ముజికా బయట పడ్డాడు. విడుదల అనంతరం ముజికా సాయుధ పోరాట మార్గాన్ని విడనాడాడు. ప్రజాతంత్ర రాజకీయాలవైపు మొగ్గు చూపాడు. మూవ్‌మెంట్ ఆఫ్ పాపులర్ పార్టిసిపేషన్ (ఎం.పి.పి) అనే పార్టీని ఇతరులతో కలిసి స్థాపించాడు. అది ఒక విశాల ప్రాతిపదికన ఏర్పడ్డ వామపక్ష సంఘటన. 1994లో ముజికా ఛాంబర్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ (ప్రజాప్రతినిధుల సభ)కు ఎన్నికయ్యాడు. ఆ తర్వాత సెనేట్‌కు ఎన్నుకోబడ్డాడు. పార్లమెంటులో అతడు ఒక సూత్రబద్ధమైన నాయకుడిగా నిజాయితీగా, నిరాడంబరంగా జీవించే నేతగా గౌరవాన్ని పొందాడు. 2009లో ముజికా అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. తనకు కేటాయించిన అధ్యక్ష భవనంలో ఉండడానికి తిరస్కరించి దేశ రాజధాని మాంటెవిడియో శివార్లలో తనకున్న చిన్న రేకుల షెడ్డు ఇంటిలోనే ఉండడానికి ఇష్టపడ్డాడు. అధ్యక్షుడిగా తనకు వచ్చే జీతంలో తొంభైశాతం వరకూ దానంగా ఇచ్చేవాడు. "రాజకీయ వేత్తలు తమ ప్రజల మాదిరిగా జీవించాలే తప్ప ప్రత్యేక స్థాయి గల కొద్ది మందిలా ఉండకూడదు" అని చెప్పేవాడు. 2010–15 మధ్య అధ్యక్షుడిగా ఉన్న కాలంలో ఉరుగ్వేను మార్చడానికి ముజికా ఎన్నో చర్యలు చేపట్టాడు. క్రమం తప్పకుండా వేతనాలను పెంచాడు. పేదరికంలో ఉన్న జనాభా సగానికి పైగా దాన్నుంచి బయటపడ్డారు. పేదరికపు రేటు ఏడు శాతానికి తగ్గింది. నిరుద్యోగం గణనీయంగా తగ్గింది. జీడీపీ సుమారు 5.4 శాతం పెరిగింది. అబార్షన్‌ను చట్టబద్ధం చేయాలన్న దీర్ఘకాలిక డిమాండ్‌ను ఆమోదించి చట్టం చేశాడు. మరిజువానాపై ప్రభుత్వ నియంత్రణ అమలు చేసి మాదక ద్రవ్య వ్యాపారులకు కళ్లెం వేశాడు. నయా ఉదారవాదం చెప్పే నియమాలకు కట్టుబడకుండా ముజికా తన విధానాలను అమలు చేశాడు. నయా ఉదారవాదానికి, అది పెంచి పోషించే వినిమయతత్వానికి ముజికా బద్ధ వ్యతిరేకి. "ఇంకా ఇంకా ఎక్కువ సంపాదించాలనుకున్న వారే నిజమైన పేదవాళ్లు" అని ముజికా ప్రకటించాడు. పర్యావరణ పరిరక్షణకు, పర్యావరణ హిత అభివృద్ధికి ముజికా కట్టుబడి వ్యవహరించాడు. నేడు ఉరుగ్వే ప్రపంచంలోనే పర్యావరణానికి అత్యంత అంకితభావంతో కట్టుబడిన దేశంగా ఉంది. ఆ దేశంలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో 98 శాతం బయోమాస్ నుండి, గాలి నుండి, సూర్యుడి నుండి వస్తుంది. ఉరుగ్వే చట్టాల ప్రకారం ఒకసారి అధ్యక్షుడైనవాడు వరుసగా రెండు సార్లు ఆ పదవిలో ఉండకూడదు. ఆ నిబంధనను అనుసరించి ముజికా పదవి నుండి వైదొలగాడు. ఐతే, ఆ సమయానికి 60 శాతం ప్రజానీకం ముజికా విధానాలకు ఆమోద ముద్ర వేశారు. ముజికా 2020 వరకూ సెనేటర్‌గా కొనసాగాడు. జీవితాంతమూ అతడు లాటిన్ అమెరికా ఐక్యతనే కోరుకున్నాడు. లాటిన్ అమెరికా ఖండంలోని తక్కిన వామపక్ష, అభ్యుదయ వాదులందరికీ ముజికా స్ఫూర్తినిచ్చాడు. 2024లో ముజికాకు అన్నవాహిక వద్ద క్యాన్సర్ సోకినట్టు నిర్ధారించారు. తన అనారోగ్యాన్ని లెక్క చేయకుండా ముజికా 2024 ఎన్నికల్లో తమ అభ్యర్థి యమాందు ఒర్సి గెలుపు కోసం ప్రచారం చేశాడు. జనవరి 2025లో ముజికా ఇక తనకు వైద్యం వద్దని తిరస్కరించాడు. "ఒక సైనికుడు ఎప్పుడో ఒకప్పుడు విశ్రాంతి తీసుకోవాలి" అన్నాడు. ముజికా మరణం లాటిన్ అమెరికా లోను, ప్రపంచ ప్రజల్లోను విషాదాన్ని నింపింది. పేదలకు, శ్రామిక వర్గానికి అనుకూలంగా ఉండే రాజకీయాల సమున్నత వారసత్వాన్ని ముజికా మనకి వదలి వెళ్ళాడు. అతడి నిరాడంబరత, ప్రజలతో మమేకం కావడం, అవినీతికి అతీతంగా ఉండడం, న్యాయానికి అచంచలంగా కట్టుబడి వ్యవహరించడం ఎంతో గౌరవాన్ని తెచ్చిపెట్టాయి. మెక్సికో అధ్యక్షుడు క్లాడియా షీన్‌బామ్ "ముజికా లాటిన్ అమెరికాకు, యావత్ ప్రపంచానికి కూడా ఒక గొప్ప ఉదాహరణ" అన్నారు. చిలీ అధ్యక్షుడు గేబ్రియల్ బోరిక్ "ఇప్పటికన్నా ఇంకా మెరుగుగా చేయవచ్చునన్న తీరని దాహాన్ని మాకు మీరు మిగిల్చి వెళ్లారు. గుండె కొట్టుకుంటున్నంత వరకూ, ప్రపంచంలో అన్యాయం ఉన్నంత వరకూ పోరాటం చేయడం కన్నా గొప్ప పని ఇంకొకటి లేదని మీరు చాటి చెప్పారు" అన్నారు. లాటిన్ అమెరికా నేడు అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది. "ఇప్పటికి చేసినదానికన్నా ఇంకా మెరుగ్గా చేయవచ్చు"నని ముజికా చెప్పినదాన్ని ఆచరించడం పెద్ద సవాలుగా మారింది. గేబ్రియల్ బోరిక్ ప్రభుత్వం చిలీలో చాలా ఎక్కువ అంచనాలతో గెలుపొందింది. కాని ఇప్పుడా ప్రభుత్వం సంక్షోభంలో ఉంది. ప్రజా తీర్పుకు అనుగుణంగా బోరిక్ వ్యవహరించడం లేదని ఎక్కువ మంది భావిస్తున్నారు. రాజ్యాంగ సభ ఒక అభ్యుదయకర రాజ్యాంగాన్ని తయారుచేసింది. కాని దానిని జాతీయ రెఫరెండంలో ప్రజలు తిరస్కరించారు. రెండవ మారు తయారౌతున్న ముసాయిదా రాజ్యాంగం పట్ల ప్రజలకు ఏమంత విశ్వాసం కలగడం లేదు.బొలీవియా లోని మూవ్‌మెంట్ ఫర్ సోషలిజం (ఎం.ఎఫ్.ఎస్) లో చీలికలు ఏర్పడ్డాయి. మాజీ దేశాధ్యక్షుడు ఇవో మొరేల్స్‌ను ప్రస్తుత అధ్యక్షుడు లూయిస్ ఆర్సె పక్కనబెట్టాడు. ఆగస్టులో అధ్యక్ష స్థానానికి ఎన్నికలు జరగబోతున్నాయి. ఎం.ఎఫ్.ఎస తన అభ్యర్థిగా ఎడ్వర్డో డెల్ కాస్టిలోను నిలబెట్టింది. మొరేల్స్ దీనిని సవాలు చేస్తూ నామినేషన్ వేయడానికి తయారౌతున్నాడు, కాని రాజ్యాంగం రెండు సార్లు కన్నా ఎక్కువగా అధ్యక్ష పదవిని చేపట్టకూడదని నిబంధన విధించింది. ఐనా మొరేల్స్ దీన్ని కూడా ధిక్కరిస్తూ స్థానిక ఆదివాసీలను పెద్దఎత్తున సమీకరించి దేశ రాజధానిలో ప్రదర్శన నిర్వహించాడు. దీన్ని పోలీసులు అడ్డుకున్నారు. బాష్ప వాయువు సైతం ప్రయోగించారు. బొలీవియాలోని వామపక్ష శక్తులు ఇలా చీలిపోవడం తీవ్ర నష్టానికి దారి తీయవచ్చు. ఈక్వెడార్‌లో ఏప్రిల్ 14న జరిగిన ఎన్నికలలో సిటిజెన్ రివల్యూషన్ అభ్యర్థి లూయిసా గొంజాలెజ్ గెలుపు ఖాయమని అందరూ భావించారు. ఎగ్జిట్ పోల్స్ కూడా ఆమెదే గెలుపు అని ప్రకటించాయి. కాని అధికార వ్యవస్థలన్నింటినీ దుర్వినియోగం చేసి మితవాద అభ్యర్థి డేనియల్ నోబోవా గెలిచినట్టు ప్రకటించారు. అక్కడ వామపక్ష శక్తులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారు. బ్రెజిల్‌లో మితవాద శక్తులు పుంజుకుంటున్నాయి. పచ్చి మితవాది అయిన జైర్ బోల్సనారో ఇప్పటికే ఒకసారి అధ్యక్ష పదవిని నిర్వహించాడు. అక్కడి రాజకీయ పరిస్థితుల్ని బలంగా ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నాడు. అర్జెంటినాలో మరో మితవాది అయిన జేవియర్ మిలేయీ నాయకత్వంలో ప్రభుత్వం నడుస్తోంది. ముజికా కాలంలో లాటిన్ అమెరికాలో పలు దేశాల్లో వామపక్ష శక్తుల నాయకత్వంలో ప్రభుత్వాలు నడిచేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అయితే, అంతా అయిపోయిందనుకోడానికి లేదు. కొలంబియా చరిత్రలో మొట్టమొదటిసారి ఒక వామపక్ష అధ్యక్షుడు ఎన్నికయ్యాడు. మెక్సికోలో, హొండురస్‌లో కూడా వామపక్షవాదులే దేశాధ్యక్షులుగా ఉన్నారు.

# త్యాగానికి సమ రహస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ





**గుండాల, జూన్ 07( సూర్య ప్రతినిధి) యాదాద్రి భువనగిరి జిల్లా:** త్యాగానికి సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని మాజీ జిల్లా కో ఆప్షన్ మెంబర్ ఎండి ఖలీల్ అన్నారు బక్రీద్ పండుగను పురస్కరించుకుని శనివారం రోజునా గుండాల మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ఈదుల్ అదా నమాజు ముస్లీం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు అనంతరం ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు ఒకరికొకరు అలై బలై చేసుకున్నారు ఈ సందర్భంగా మాజీ జిల్లా కో ఆప్షన్ ఎండి ఖలీల్ మాట్లాడుతూ బక్రీద్ అనేది త్యాగానికి విశ్వాసానికి అల్లాహ్ కి విధేయతకు ప్రతీక ప్రవక్త ఇబ్రహీం (అలైహిస్సలాం) చేసిన త్యాగం మనందరికీ నిస్వార్థత ధైర్యం భక్తి అనే విలువల్ని గుర్తు చేస్తుంది ప్రేమ త్యాగం సహనం పరోపకారానికి ప్రతిరూపకంగా బక్రీద్ వేడుకలు జరుపుకోవడం ఆనందకరమని పేర్కొన్నారు ప్రతి ఒకరు కులమతాలకు అతీతంగా పరమత సహనం పాటిస్తూ సోదర భావంతో కలిసిమెలిసి జీవించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సదర్ షాబుద్దీన్ మాజీ మండల కో ఆప్షన్ ఎండి షర్ఫుద్దీన్ అన్వర్ బురాన్ సిరాజ్ ఇర్ఫాన్ అబ్బాస్ జలీల్ ఖుద్బుద్దిన్ జహంగీర్ గౌస్ రహమత్ యాకూబ్ ఆదిల్ ఆజాం సఫాన్ నమాజ్ ఖలిద్ నూరుద్దీన్ బషీర్ తదితరులు పాల్గొన్నారు

# త్యాగానికి ప్రతీక బక్రీద్.





**సంస్థాన్ నారాయణపూర్, జూన్ 07( సూర్య ప్రతినిధి):** బక్రీద్ పండుగను పురస్కరించుకొని సంస్థాన్ నారాయణపూర్ మండలం కేంద్రంలో జనగాం గ్రామంలోనీ స్థానిక ఈద్గా వద్ద బక్రీద్ పండుగను (ఈద్ -ఉల్- అద) ముస్లింలు నూతన దుస్తులు ధరించి ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలలో ఎస్సై జగన్ పాల్గొని ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ రజాక్ మాట్లాడుతూ త్యాగానికి ప్రతికగా బక్రీద్ పండుగ, దైవ ప్రవక్త ఇబ్రహీం అలైహి వసల్లం మహెూన్నత త్యాగాన్ని పురస్కరించుకొని బక్రీద్ ని భక్తి,భావం,విశ్వాసం, కరుణ,ఐక్యతకు,త్యాగనిరతికి ప్రతీకగా పండుగ బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు 'ఈద్ ముబారక్'.తెలియచేశారు. త్యాగ బుద్ధిని,నిజమైన భక్తి ప్రపత్తులు కలిగి ఉన్నవారే దైవ కృపకు పాత్రులు అవుతారు అనే సూక్తిని బక్రీద్ మనకు తెలియజేస్తుందనీ ఆయన అన్నారు.నేటి ఆధునిక కాలంలో సాటి మనిషిని ప్రేమించే వారే నిజమైన దైవ భక్తులనీ హజ్రత్ ఇబ్రహీం అలైహి వసల్లం స్ఫూర్తిగా అందరూ సాటి వారిని ఆదరిస్తూ సహృదయంతో ముందుకు సాగాలని ఆయన కోరడం జరిగింది. మత గురువు నమాజు చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం ముస్లీం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ వేడుకలలో తుర్క కాశ కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,మైనారిటీ సోదరులు మహ్మద్ మునీర్,ఎజాస్,మహ్మద్ ఉస్మాన్,అజీమ్,కరీం,ఖాసీం,ఫేరోజ్,అహ్మద్,జిలానీ,సలీం,షరీఫ్,నజీర్,తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ

**భువనగిరి, జూన్ 07( సూర్య ప్రతినిధి):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజు కూలీ 600 రూపాయలు చెల్లించాలని, ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసం ఈ నెల 9న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కమిషనర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్రలను చేస్తున్నదని విమర్శించారు. ఈ కుట్రలకు వ్యతిరేకంగా మున్సిపల్ పట్టణాల్లో, నగర పంచాయతీల్లో ఉపాధి హామీ పనులను కల్పించాలని, పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని, ఉపాధి హామీ కార్మికులకు గడ్డపార, తట్ట, పారా, కొడవలి, గొడ్డలి పనిముట్లు ఇవ్వాలని, పని ప్రదేశంలో కార్మికులకు తాగడానికి మంచినీరు ప్రతి గ్రామ పంచాయతి నుండి అందించాలని కోరారు. పని ప్రదేశంలో నీడ కోసం టెంట్, ప్రమాదంలో



గాయపడితే చికిత్స కోసం మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని, నూతన జాబు కార్డులను దరఖాస్తు చేసుకున్న వారందరికి ఇవ్వాలి, ఖాళీగా ఉన్న ఫీల్డ్ భర్తీ చేయాలని అన్నారు. పని ప్రదేశంలో కూలీలను రోజుకు రెండు సార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాని డిమాండ్ చేశారు. సమ్మర్ అలవెన్సులు, నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీలు చట్ట ప్రకారం ఇవ్వాలని, ఆధార్ కార్డుతో లింక్, ఆన్ లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతల ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతిని రద్దు చేయాలని, చేసిన పనికి వారం వారం పే స్లిప్పులు ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి, ఫీల్డ్ అసిస్టెంట్లను పర్మినెంట్ చేసి నెలకు 25 వేల రూపాయలు ఇవ్వాలని, వాచర్లను, సీనియర్ మేట్లను ప్రత్యేకంగా గుర్తించాలని, సంవత్సరం మొత్తం పనులు కల్పించాలని, అర్హాత కలిగిన వారికని ఎఫ్.ఏ.లు గా ప్రమోషన్ సూచించారు. పని ప్రదేశంలో ప్రమాదం జరిగి కార్మికులు గాయపడితే ఏ ఆసుపత్రికలోనైనా ఉచిత వైద్యం చేయించాలని, పని చేయని రోజులలో కూడా కూలీ డబ్బులు చెల్లించాలని, పని ప్రదేశంలో ప్రమాదం జరిగి మరణిస్తే 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, పని కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పని ఇవ్వకుంటే చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన సోషల్ ఆడిట్ కమిటీలో వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులకు కూడా అవకాశం కల్పించాలనే డిమాండ్స్ తో నిర్వహిస్తున్న మహా ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు.

# మోడీ ప్రభుత్వం ఎన్నో చారిత్రాత్మక విజయాలు

## యోగా దినోత్సవంని ఘనంగా నిర్వహించాలి

## రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్

**తుర్కయంజాల్, జూన్ 07, ప్రభాత సూర్య:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధి ఆదిభట్ల మున్సిపాలిటీ కార్యశాల సమావేశం ఆదిభట్ల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని కళ్లెం జంగారెడ్డి ఫంక్షన్ హాల్ లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన పూర్తిచేసుకుని పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటరు,అలాగే ప్రతి వ్యక్తి యోగ దినచర్యంగా మార్చుకోవాలని ఈనెల 21వ తేదిన ప్రతి ఒక్కరు యోగా దినోత్సవం జరుపుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు నిచ్చారు అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ 11సంవత్సరాల మోడీజీ పాలనను,కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని అలాగే పర్యావరణ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ శక్తి కేంద్రాలలో రచ్చ బండ కార్యక్రమాల,రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పతకాల అమలు పై పోరాటాల గురించి వివరించడం జరిగింది.అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అర్జున్ రెడ్డి మాట్లాడుతూ ఏమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా నిరసన కార్యక్రమాల గురించి దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ పొట్టి రాములు, రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు పందాల లక్ష్మీపతి,జిల్లా మీడియా అశోక్ గౌడ్,మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి కోరే శివ,మున్సిపాలిటీ గీతా సెల్ కన్వీనర్ యాదయ్య,మున్సిపాలిటీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీదేవి, మున్సిపాలిటీ కిసాన్ మోర్చా అధ్యక్షులు



పంగ భాస్కర్ రెడ్డి, ఆదిభట్ల 15వ వార్డ్ కంటెస్టెడ్ కౌన్సిలర్ మదుపోజు నరేందర్ చారి,మున్సిపాలిటీ వీడియో సెల్ కన్వీనర్ ముద్దం భరత్,సీనియర్ నాయకులు,నూతనంగా ఎన్నుకోబడ్డా బూత్ అధ్యక్షులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# సత్తు రాములు ముదిరాజ్ కుటుంబానికిఆర్థిక సహాయం

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్



**మునుగోడు, జూన్ 07( సూర్య ప్రతినిధి):** చీకటి మామిడి గ్రామానికి చెందిన సత్తు రాములు ముదిరాజ్ (55) శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి తన వంతుగా రూ.20,000/- ఆర్థిక సహాయం అందజేశారు.ఈ ఆర్థిక సాయం వారి కుటుంబ సభ్యులకు ముదిరాజ్ సంగం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు జెట్టి గణేష్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు సుర శంకర్ ముదిరాజ్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి పండుగ అశోక్ ముదిరాజ్,చీకటి మామిడి గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు భయ్యా శంకర్ ముదిరాజ్,సుర ఆంజనేయులు ముదిరాజ్, సత్తు చంద్రయ్య ముదిరాజ్, సత్తు అంజయ్య ముదిరాజ్, ఏరుకొండ అంజయ్య,వనం సత్తయ్య ముదిరాజ్,వనం ఎంకన్న ముదిరాజ్,మేకల రాజు, పులకరం ఆంజనేయులు ముదిరాజ్, పులకర నరసింహ ముదిరాజ్, సత్తు లింగస్వామి ముదిరాజ్, పులకర శ్రీరాములు ముదిరాజ్, గ్రామ ముదిరాజ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు



**తుర్కయంజాల్,జూన్ 07, ప్రభాత సూర్య:** బక్రీద్ పండగ సందర్భంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి కి బక్రీద్ పండగ సందర్భంగా ఇంజాపూర్ ముస్లిం మైనారిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్ పాషా,ఇంజాపూర్ మస్జిద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ రహీం,ఉప అధ్యక్షులు మొహమ్మద్ మజారుద్దీన్,మొహమ్మద్ అజాజ్, మొహమ్మద్ ఉస్మాన్, మొహమ్మద్ మజీద్, మొహమ్మద్ అంజాద్, మొహమ్మద్ నజీర్, ఫెరోజ్ ఖాన్, మొహమ్మద్ ఫయాజ్, మొహమ్మద్ షారుక్ తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మనబడి మన బాధ్యత ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం

**సూర్య ప్రతినిధి మర్రిగూడ :** మన ఊరు మన బడినల్గొండ జిల్లా మర్రిగూడ మండల్ పొట్టి పెల్లి ప్రాథమిక పాఠశాల అధ్యాపకులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు ఈరోజు గ్రామంలో వార్డ్ వార్డు తిరిగి మన ఊరు మనబడి ప్రాముఖ్యత గురించి ప్రభుత్వం అందించే మధ్యాహ్నం భోజనం గురించి పుస్తకాలు యూనిఫామ్ ఇంగ్లీష్ బోధన ఖర్చు లేకుండా విద్య అందించడం జరుగుతుందని ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులకు వివిధ రూపంలో వాళ్లకు తెలియజేశారు ప్రభుత్వ పాఠశాలలు దేశానికి వెన్నెముకలు ప్రభుత్వ పాఠశాలలో సకల సదుపాయాలు కలిగి ఉన్నాయి అనుభవమైన ఉపాధ్యాయులు మరి వారి నైపుణ్యం పిల్లలు తల్లిదండ్రులకు తెలియజేశారు వాళ్ళ సొంత సంపాదనలో అధిక భాగం పిల్లల చదువుల కొరకు ఖర్చు చేస్తున్నారని తమ పిల్లలు మానసికంగా ఉల్లాసం లేని చదివే యంత్రంగా తయారు చేస్తున్నారు అందుకే మన గ్రామ విద్యార్థులు విద్యావసరాలను తల్లిదండ్రుల ఆకాంక్షను గౌరవించి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాల నందు ఇంగ్లీష్ మీడియం లో ఉచిత విద్యాబోధన ప్రారంభిస్తున్నారు ప్రారంభించింది ఉపాధ్యాయులు దయచేసి చదువు ను కొనకండి కొనే విధంగా కాకుండా చదువుకునే విధంగా చేయండి అని పాఠశాల ఉపాధ్యాయులు గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు

# మర్రిగూడ మండలంలో రోడ్ల వెడల్పు కార్యక్రమం



**సూర్య ప్రతినిధి మర్రిగూడ :** మర్రిగూడ మండలంలో లెంకలపల్లి గ్రామంలో ప్రధాన రహదారి వెడల్పు పనులు ప్రారంభమయ్యాయి ఈ రోడ్డు ఆర్ అండ్ బి రోడ్డు వెడల్పులు భాగంగా ఉన్న చెట్ల పొదలను జెసిబి సాయంతో తొలగిస్తున్నారు లెంకలపల్లి గ్రామ శివారు వరకు నాలుగు కిలోమీటర్ల రోడ్డు పనులకు 10 కోట్లు మంజూరు అయ్యాయి 66 ఫీట్లు వెడల్పు గల రోడ్డు కొరక పనులను ముమ్మరం చేశారు

## మన ఊరు మనబడి మన బాధ్యత



**తుర్కయంజాల్, జూన్ 07, ప్రభాత సూర్య:** మన ఊరు మన బడి తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోనీ కోహెడ జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు దాన్నె రాజు,ఉపాధ్యాయురాలు ఈరోజు గ్రామంలో వార్డ్ వార్డు తిరిగి మన ఊరు మనబడి ప్రాముఖ్యత గురించి ప్రభుత్వం అందించే మధ్యాహ్నం భోజనం గురించి పుస్తకాలు యూనిఫామ్ ఇంగ్లీష్ బోధన ఖర్చు లేకుండా విద్య అందించడం జరుగుతుందని ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులకు వివిధ రూపంలో వాళ్లకు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలు దేశానికి వెన్నెముకలు ప్రభుత్వ పాఠశాలలో సకల సదుపాయాలు కలిగి ఉన్నాయి. అనుభవమైన ఉపాధ్యాయులు మరి వారి నైపుణ్యం పిల్లలు తల్లిదండ్రులకు తెలియజేశారు. వాళ్ళ సొంత సంపాదనలో అధిక భాగం పిల్లల చదువుల కొరకు ఖర్చు చేస్తున్నారని తమ పిల్లలు మానసికంగా ఉల్లాసం లేని చదివే యంత్రంగా తయారు చేస్తున్నారు అందుకే మన గ్రామ విద్యార్థులు విద్యావసరాలను తల్లిదండ్రుల ఆకాంక్షను గౌరవించి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాల నందు ఇంగ్లీష్ మీడియం లో ఉచిత విద్యాబోధన ప్రారంభిస్తున్నారు. ప్రారంభించింది ఉపాధ్యాయులు దయచేసి చదువు ను కొనకండి కొనే విధంగా కాకుండా చదువుకునే విధంగా చేయండి అని పాఠశాల ఉపాధ్యాయులు గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.

## మర్రిగూడలో బక్రీద్ పర్వదినం



**సూర్యప్రతిని మర్రిగూడ** త్యాగానికి ప్రత్యేకగా భావించే ముస్లింలు శనివారం రోజులో మరిదిగూడ మండలం లో భక్తిశ్రద్ధతో పండగను నిర్వహించుకున్నారు ఒకరినొకరు ఆలిగమనం చేసుకున్నారు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు దర్గాతోపాటు మసీదు లలో ముస్లింల మత పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు బక్రీద్ పండుగ విశిష్టతను వివరించారు

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ వేడుకలు



**సంస్థాన్ నారాయణపూర్, జూన్ 07( సూర్య ప్రతినిధి):** త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్ పండుగ వేడుకలు పట్టణం, మండలంలో ముస్లిం సోదరులు శనివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించు కున్నారు. సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలు మాట్లాడుతూ, బక్రీద్ పండుగ ముస్లీంలకు ఎంతో ప్రత్యేకమైందని త్యాగానికి, సేవకి ప్రతీకగా ముస్లింలు జరుపుకునే పండుగ పవిత్రమైన పండుగల్లో ఒకటని పేర్కొన్నారు. రంజాన్ పండుగ తర్వాత వచ్చే ఇస్లామిక్ క్యాలెండర్ లో ముఖ్యమైన నెలల్లో ఈ నెల ఒకటని తెలిపారు. బక్రీద్ త్యాగ స్ఫూర్తి, అత్యున్నత భక్తికి ప్రతీక అని, ఇస్లాంలో బక్రీద్ పండగకు ప్రత్యేక స్థానం ఉందని, పేదలకు సహాయం చేసే స్ఫూర్తిని బక్రీద్ పండుగ సూచిస్తుందని తెలిపారు. భక్తి, త్యాగాలకు ప్రతీకగా ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని, తమకు కలిగిన దాంట్లో నుంచి ఇతరులకు పంచి పెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని బక్రీద్ పండుగ కలిగిస్తుందన్నారు. శాంతి, సహనం, దయ, కరుణ, ప్రేమ, ఐకమత్యం, మానవత్వానికి బక్రీద్ పండుగ ప్రతీక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రహీం షరీఫ్, ఔషద్దీన్ కురేసి, భారీ, అమీర్, ముస్లిం మత పెద్దలు, మజీద్ కమిటీ సభ్యులు, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం ఎన్నో చారిత్రాత్మక విజయాలు

## బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు డా నాగం వర్షిత్ రెడ్డి





**సంస్థాన్ నారాయణపుర్, జూన్ 07( సూర్య ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిలా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలోని జై హింద్ ఫంక్షన్ హాల్లో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్వీరాజు గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన బిజెపి మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ సమర్థవంతమైన నిర్ణయాత్మక నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని అంతేకాకుండా వికసిత్ భారత్ లక్ష్యం సాకారం దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుందని,అయోధ్య రామ మందిర నిర్మాణం,370 ఆర్టికల్ రద్దు,సర్జికల్ స్ట్రైక్,ఆపరేషన్ సిందూర్ తో పాటు 2014కు ముందు మన దేశంలో 36% ఉన్న పేదరికం గత 11 సంవత్సరాల మోదీ సుపరిపాలనలో 9 శాతానికి తగ్గిందని అదేవిధంగా డిజిటల్ చెల్లింపులలో ప్రపంచం మొత్తంలో మన దేశం వాటా 40 శాతానికి పెరిగిందని ఇలా ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకొని యావత్ దేశం ప్రధానమంత్రి కి అభినందన లు తెలుపుతోందని అన్నారు. ఇదే మన తెలంగాణ రాష్ట్రం విషయానికి వచ్చినట్లయితే విభజన తర్వాత ధనిక రాష్ట్రంగా ఉన్న మన తెలంగాణ రాష్ట్రం గత బిఆర్ఎస్ పాలనలో, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఒకరికొకరు పోటీపడి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి పాలనను అటకెక్కించారని ఆయన అన్నారు ఇక స్థానిక మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే ఏమైనా ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ఆయనకు ప్రజలు గుర్తుకు వస్తారని అట్టి ఎన్నికలలో విచ్చలవిడిగా మద్యాన్ని పంపిణీ చేసి,డబ్బులను పంపిణీ చేసి గెలిచిన రాజగోపాల్ రెడ్డి ఇవాళ బెల్ట్ షాపులను బంద్ చేపించానని చెప్పుకోవడం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉన్నదని ఆయన ఎద్దేవా చేశారు హైదరాబాదుకు కూతవేటు దూరంలో ఉన్న సంస్థాన్ నారాయణపుర్ మండలంలో కొన్ని దశాబ్దాలుగా సాగునీరు లేక ఈ ప్రాంత ఈ మండల రైతులు మరియు రైతు కూలీలు హైదరాబాద్ కు వలస వెళ్లి జీవనోపాధి గడుపుతున్నారని, అంతేకాకుండా నారాయణపుర్ మండలంలోని అల్లం దేవి చెరువు గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లగూడెం నాగం వారి గూడెం గుజ్జ గ్రామపంచాయతీ పరిధిలోని ఏపూర్ కు వెళ్లే రోడ్డు లింగ వారి గూడెం వెళ్లే రోడ్డు చల్మెడ గ్రామానికి వెళ్లే రోడ్డు, కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాలకు వెళ్లే రోడ్లతో పాటు అనేక గ్రామాలకు లింకు రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలలో రేషన్ షాపు లేక మండలంలోని పలు గ్రామాల ప్రజలు గిరిజన ప్రాంతాల ప్రజలు పక్క గ్రామానికి వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకునే క్రమంలో మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కూడా స్థానిక మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి చీమకుట్టినట్టైనా లేదని ఆయన అన్నారు.అదేవిధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఇండ్లను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అనే పేరు మార్చి అర్హులైన పేదలకు లబ్ధిదారులుగా గుర్తించకుండా ఆల్రెడీ ఇండ్లు ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం సిగ్గుచేటని ఆయన అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఏ ఒక్క గ్యారంటీని కూడా నెరవేర్చలేమని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం సిగ్గుచేటని ఆయన అన్నారు, టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల అసమర్థ పాలనతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు విసిగి వేజారిపోయారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు ప్రజలు ఓట్లు వేసి గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని దానికోసం ప్రజా సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని స్థానిక మండల బిజెపి నాయకులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి మండల ఇన్చార్జి,జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్, యాదవ్ ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు, జిల్లా నాయకులు భాస్కర నరసింహ గౌడ్ వంగరి రఘు,సూరపల్లి శివాజీ, నందగిరి జగత్ కుమార్, జక్కర్తి బిక్షం,ఆత్కూరి రాములు,కొర్ర నరేందర్ నాయక్,బండమీది కిరణ్,చిలువేరు వెంకటేష్,సంపతి సుధాకర్ రెడ్డి,కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్,ఎలిజాల శీను,సుర్వి వెంకటేష్ గౌడ్,కార్యదర్శిలు జక్కర్తి నరసింహ,నర్రి లక్ష్మీనరసింహ, కోడూరి బీరయ్య,జర్పుల వినోద్ కుమార్,సంగిశెట్టి లక్ష్మీనారాయణ,కుకుడాల మహేందర్ రెడ్డి,సుర్వి లింగస్వామి గౌడ్,ఉష్కాగుల గిరిబాబు గౌడ్,గూడూరు మంజునాథ్ రెడ్డి,గుండె మల్లేష్ యాదవ్,నెల్లికంటి శ్రీశైలం గంజి సునీల్,ముక్కెర్ల లింగస్వామి యాదవ్,పాలకూర్ల లింగస్వామి గౌడ్,అంతటి వెంకటేష్ గౌడ్,వంటల గణేష్ యాదవ్,సుర్వి సురేష్ గౌడ్ గోధుమ గడ్డ జంగారెడ్డి,గోధుమ గడ్డ మహేందర్ రెడ్డి,గోధుమగడ్డ జంగారెడ్డి,గుండు జంగయ్య గౌడ్,సుర్వి నరేష్ గౌడ్,ఎలిమినేటి శ్రీనివాస్ రెడ్డి,వంటల లింగస్వామి యాదవ్,సాయి గౌడ్,బిజెపి మండల పదాధికారులు శక్తి కేంద్రాల ప్రబారీలు, ప్రముఖ్ లు,బూత్ అధ్యక్ష,కార్యదర్శులు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## త్యాగానికి సమ రహస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ

**– నూతనంగా నిర్మించిన ప్రార్థన మందిరాన్ని ఆవిష్కరించిన గార్లపాటి సోమిరెడ్డి**



**గుండాల, జూన్ 07( సూర్య ప్రతినిధి ): యాదాద్రి భువనగిరి జిల్లా** త్యాగానికి సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని గార్లపాటి సోమిరెడ్డి అన్నారు ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపి నూతనంగా నిర్మించిన ప్రార్థన మందిరాన్ని ఆవిష్కరించారు బక్రీద్ పండుగను పురస్కరించుకుని శనివారం రోజునా గుండాల మండల కేంద్రంలోని గంగాపురం గ్రామంలో ఈద్గా వద్ద ఈదుల్ అదా నమాజు ముస్లీం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు అనంతరం ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు ఒకరికొకరు అలై బలై చేసుకున్నారు ఈ సందర్భంగ బక్రీద్ అనేది త్యాగానికి విశ్వాసానికి అల్లాహ్ కి విధేయతకు ప్రతీక ప్రవక్త ఇబ్రహీం (అలైహిస్సలాం) చేసిన త్యాగం మనందరికీ నిస్వార్థత ధైర్యం భక్తి అనే విలువల్ని గుర్తు చేస్తుంది ప్రేమ త్యాగం సహనం పరోపకారానికి ప్రతిరూపకంగా బక్రీద్ వేడుకలు జరుపుకోవడం ఆనందకరమని పేర్కొన్నారు ప్రతి ఒకరు కులమతాలకు అతీతంగా పరమత సహనం పాటిస్తూ సోదర భావంతో కలిసిమెలిసి జీవించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఎండి యూసఫ్ అలీ ఎండి సర్దార్ మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు .

## దైవ భక్తికి త్యాగ నిరతికి బక్రీద్ ప్రతీక

**త్యాగానికి,సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ**

**–టిజెయు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్**



**మోటకొండూర్, జూన్07 ( సూర్య ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా: త్యాగానికి,సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్. షానూర్ బాబా అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని శనివారం రోజునా మోటకొండూర్ మండల కేంద్రంలోని మజీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్. బురాన్ ఆధ్వర్యంలో ఈద్గా వద్ద ఈదుల్ అదా నమాజు ముస్లిం సోదరులతో కలసి ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లీం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు షానూర్ మాట్లాడుతూ బక్రీద్ అనేది త్యాగానికి,విశ్వాసానికి, అల్లాహ్‌కి విధేయతకు ప్రతీక. ప్రవక్త ఇబ్రాహీం (అలైహిస్సలాం) చేసిన త్యాగం మనందరికి నిస్వార్థత,ధైర్యం,భక్తి అనే విలువల్ని గుర్తు చేస్తుంది. ఈ పండుగ సారాంశం మనం పంచుకునే ప్రేమలో,సహనంలో, మానవత్వంలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు మాజీ కోఆప్షన్ సభ్యులు మొహమ్మద్ బురాన్,ఉపాధ్యక్షులు అఫ్జల్,జహంగీర్,మునీర్ అన్వర్ మంజూర్ జాంగిర్ మోహిన్,గౌస్,ఖలీల్,కాజా,కాజా,అక్బర్,సలీం,చాన్, మౌలానా,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అభివృద్ధికి జీవిత బీమా పథకం ఎంతో దోహద పడుతుంది

**– ఎస్బిఐ డిప్యూటీ మేనేజర్ ఇప్ప రవీందర్ రెడ్డి**




**భువనగిరి,జూన్ 07 (సూర్య ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా: సామాన్య ప్రజల మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక అభివృద్ధికి జీవిత బీమా పథకం ఎంతో దోహదపడుతుందని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ మేనేజర్ ఇప్ప రవీందర్ రెడ్డి అన్నారు. భువనగిరి ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ మేకర్ 2024- 25 సంవత్సరానికి క్లబ్ క్వాలిఫైయర్ గా భువనగిరి బ్రాంచ్ టిఎస్ టు ఏరియా టాపర్స్ బద్దం సాయికిరణ్ రెడ్డి బెస్ట్ అవార్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డులు దక్కించుకోవడం ఎంతో గర్వకరణంగా ఉందని అన్నారు. తనను సహకరించిన ప్రజలకు రుణపడి ఉంటాను అని తెలిపారు. భువనగిరి బ్రాంచ్ కి అవార్డు దక్కించుకోవడం తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి భువనగిరి జిల్లా బ్రాంచ్ కి అవార్డు దక్కడం వల్ల కృషి పట్టుదలతో అంచలంచెలుగా ఎదగాలని భవిష్యత్తులో ఆర్థికంగా అభివృద్ధి చెంది స్థిరపడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ పొదిలి కృష్ణ, బ్రాంచ్ మేనేజర్ ఆదం రూతు,భువనగిరి బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి సమ రహస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ

**గుండాల, జూన్ 07( సూర్య ప్రతినిధి):** త్యాగానికి సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని మాజీ జిల్లా కో ఆప్షన్ మెంబర్ ఎండి ఖలీల్ అన్నారు బక్రీద్ పండుగను పురస్కరించుకుని శనివారం రోజునా గుండాల మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ఈదుల్ అదా నమాజు ముస్లీం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు అనంతరం ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు ఒకరికొకరు అలై బలై చేసుకున్నారు ఈ సందర్భంగా మాజీ జిల్లా కో ఆప్షన్ ఎండి ఖలీల్ మాట్లాడుతూ బక్రీద్ అనేది త్యాగానికి విశ్వాసానికి అల్లాహ్ కి విధేయతకు ప్రతీక ప్రవక్త ఇబ్రహీం (అలైహిస్సలాం) చేసిన త్యాగం మనందరికీ నిస్వార్థత ధైర్యం భక్తి అనే విలువల్ని గుర్తు చేస్తుంది ప్రేమ త్యాగం సహనం పరోపకారానికి ప్రతిరూపకంగా బక్రీద్ వేడుకలు జరుపుకోవడం ఆనందకరమని పేర్కొన్నారు ప్రతి ఒకరు కులమతాలకు అతీతంగా పరమత సహనం పాటిస్తూ సోదర భావంతో కలిసిమెలిసి జీవించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సదర్ షాబుద్దీన్ మాజీ మండల కో ఆప్షన్ ఎండి షర్ఫుద్దీన్ అన్వర్ బురాన్ సిరాజ్ ఇర్ఫాన్ అబ్బాస్ జలీల్ ఖుద్బుద్దీన్ జహంగీర్ గౌస్ రహమత్ యాకూబ్ ఆదిల్ ఆజాం సఫాన్ నమాజ్ ఖలిద్ నూరుద్దీన్ బషీర్ తదితరులు పాల్గొన్నారు



# బిజినెస్

## జీఎస్టీ శ్లాబ్ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం




మార్కెటింగ్ రంగంలోని వారికి జీఎస్టీ అంటే పెద్దగా పరిచయం అవసరం లేని పేరు. ముఖ్యంగా వివిధ రకాల పన్నులన్నింటినీ ఒకే రకమైన పన్ను విధానంలోకి తీసుకొచ్చి వేసే పన్నును జీఎస్టీ అంటారు. దేశంలో విక్రయించే వివిధ వస్తువుల వివిధ శాతాలతో జీఎస్టీ విధిస్తారు. అయితే 12 శాతం శ్లాబ్ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. జీఎస్టీలో 12 శాతం పన్ను స్లాబ్‌ను తొలగించే ప్రణాళికను జీఎస్టీ కౌన్సిల్ త్వరలో పరిశీలించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ శ్లాబ్ నాలుగు నుంచి మూడుకు తగ్గించవచ్చని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు జూన్-చివరిలో లేదా జూలైలో కౌన్సిల్ సమావేశం కానుంది. ఈ సమావేశంలో 12 శాతం శ్లాబ్ గురించి జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకోనుంది. కేంద్ర ఆర్థిక మంత్రి అధ్యక్షతన రాష్ట్ర ఆర్థిక మంత్రులతో కూడిన కౌన్సిల్ ఆదాయ తటస్థతను కొనసాగిస్తూ 12 శాతం స్లాబ్‌ను తొలగించడం ద్వారా రేట్లను తగ్గించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం జీఎస్టీ విధానంలో ప్రధానంగా నాలుగు పన్ను శ్లాబులు ఉన్నాయి, 5%, 12%, 18%, 28%. అయితే దీంతో పాటు ఆభరణాలపై కూడా 3 శాతం ఉంది. చాలా మంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, నిపుణులు, జీఓఎం ప్రతినిధులు 12 శాతం +గూ స్లాబ్‌ను తొలగించే ప్రణాళికను సమర్థించారు. ఈ శ్లాబ్ కిందకు వచ్చే వస్తువులను 5 శాతం లేదా 18 శాతానికికి మార్చవచ్చని నివేదికల్లో స్పష్టం అవుతుంది. ముఖ్యంగా రోజువారీగా ఉపయోగించే సామూహిక వినియోగ వస్తువులను 5 శాతం పన్ను స్లాబ్‌కి మార్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

### తగ్గనున్న ఈఎంఐల భారం




ఆర్‌బీఐ నిర్ణయంతో బ్యాంక్ ఆఫ్ ఇండియా (బీఓఐ), పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) తమ రెపో ఆధారిత వడ్డీ రేట్లు (ఆర్‌బీఎల్ఆర్) 0.50 శాతం తగ్గిస్తున్నట్టు ప్రకటించాయి. తగ్గించిన వడ్డీ రేట్లు ఈ నెల 9 నుంచి అమల్లోకి వస్తాయని పీఎన్‌బీ వెల్లడించింది. ఆర్‌బీఐ నిర్ణయంతో బ్యాంక్ ఆఫ్ ఇండియా (బీఓఐ), పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) తమ రెపో ఆధారిత వడ్డీ రేట్లు (ఆర్‌బీఎల్ఆర్) 0.50 శాతం తగ్గిస్తున్నట్టు ప్రకటించాయి. తగ్గించిన వడ్డీ రేట్లు ఈ నెల 9 నుంచి అమల్లోకి వస్తాయని పీఎన్‌బీ వెల్లడించింది. తాజా రేట్ల తగ్గింపుతో గృహ రుణాలు 7.45 శాతం నుంచి ప్రారంభం కానుండగా వాహన రుణాలు 7.8 శాతం నుంచి మొదలవుతాయని పీఎన్‌బీ తెలిపింది. కాగా బీఓఐ కూడా తన ఆర్‌బీఎల్ఆర్‌ను 8.85 శాతం నుంచి 8.35 శాతానికి తగ్గించినట్లు వెల్లడించింది. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు ఆర్‌బీఐ కీలక రెపో రేటును ఒక శాతం తగ్గించింది. ఇందులో అర శాతాన్ని ఈ ఏడాది జనవరి, ఏప్రిల్ నెలల్లో, మిగతా అర శాతాన్ని శుక్రవారం తగ్గించింది. దీంతో రెపో ఆధారిత గృహ రుణాల వడ్డీ రేట్లు దిగొస్తున్నాయి. అయితే ఈ వడ్డీ రేట్ల కోతతో ఎవరికి ఎంత భారం తగ్గుతుందనేది ఆయా వ్యక్తుల రుణ కాలపరిమితి, ఈఎంఐలపై ఆధారపడి ఉంటుంది. ఒకే కాలపరిమితితో కేవలం ఈఎంఐ మాత్రమే తగ్గించుకుంటే ఒక రకంగా, అదే ఈఎంఐతో కాలపరిమితి మాత్రమే తగ్గించుకుంటే వడ్డీ భారం తగ్గుతుంది. ఈఎంఐ మాత్రమే తగ్గించుకుంటే: 20 ఏళ్ల కాలపరిమితితో ఒక వ్యక్తి 9.5 శాతం వడ్డీతో గృహ రుణం తీసుకుంటే, ఇప్పుడు అతను చెల్లించే వడ్డీ రేటు 8.5 శాతం. అదే కాలపరిమితితో ఈఎంఐ మాత్రమే తగ్గించుకుంటే అతడికి నెలకు అదా అయ్యే ఈఎంఐ రూ.1,929. అంటే 20 ఏళ్ల కాలంలో అతడికి ఆదా అయ్యే వడ్డీ రూ.4,63 లక్షలు.

# గ్రామ స్థాయికి క్రెడిట్ అవగాహన..
# సిబిల్, సా-ధన్ కొత్త కార్యక్రమం!

దేశంలో ఆర్థిక అవగాహనను పెంచేందుకు, బాధ్యతాయుత రుణ విధానాలను ప్రోత్సహించేందుకు ఒక ముఖ్య అడుగు పడింది. క్రెడిట్ సమాచారంలో అగ్రగామి సంస్థ ట్రాన్స్‌యూనియన్ సిబిల్, సూక్ష్మ రుణ సంస్థల అపెక్స్ బాడీ సా-ధన్ కలిసి పని చేయనున్నాయి. దేశవ్యాప్తంగా రుణాలపై సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించడం ద్వారా, రుణదాతలు, చిన్న మొత్తంలో అప్పు తీసుకునేవారికి ఆర్థిక విషయాలపై పట్టు పెంచడమే ఈ భాగస్వామ్యం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం అని ఆయా సంస్థలు ప్రకటించాయి. ఈ సహకారం వల్ల చిన్న రుణ సంస్థల రుణ మూల్యాంకనం, పర్యవేక్షణ సామర్థ్యాలు మెరుగుపడతాయి. డేటా ఆధారిత విశ్లేషణలు, అధునాతన సాధనాలు, ప్రత్యేక శిక్షణల ద్వారా చిన్న రుణ సంస్థలను బలోపేతం చేయనున్నారు. దీనివల్ల ఆర్థిక సేవలు అందరికీ అందుబాటులోకి వస్తాయి. బాధ్యతాయుతమైన రుణ పంపిణీకి ప్రోత్సాహం లభిస్తుంది. ఈ అవగాహన కార్యక్రమం దేశంలోని వివిధ ప్రాంతాలకు చేరేలా పలు భాషల్లో డిజిటల్ సమాచారం రూపొందించారు. కమ్యూనిటీ ఆధారిత విధానాన్ని అనుసరించి, చిన్న రుణ సంస్థలు తమ ఖాతాదారులకు రుణాలపై సరైన అవగాహన కల్పించడంలో సహాయపడుతుంది. తద్వారా, బాధ్యతాయుతమైన క్రెడిట్ అలవాట్లు పెంపొందుతాయి. ఆర్థిక సేవలు తగినంతగా అందుబాటులో లేని ప్రాంతాల్లో ఆర్థిక భాగస్వామ్యం పెరుగుతుందని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న సా-ధన్ సంస్థకు 230కి పైగా సూక్ష్మ రుణ సంస్థలు, బ్యాంకులు సభ్యులుగా ఉన్నాయి. ఈ భాగస్వామ్యంలో భాగంగా, ట్రాన్స్‌యూనియన్ సిబిల్, సా-ధన్ కలిసి



ప్రాంతీయ, రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌లు నిర్వహిస్తాయి. క్రెడిట్ స్కోర్ ప్రాముఖ్యత, డేటా వినియోగం, పటిష్టమైన రుణ వ్యవస్థ నిర్మాణం వంటి అంశాలపై చిన్న రుణ సంస్థలకు, వారి బృందాలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణా మాడ్యూల్స్ రూపొందిస్తాయి. ట్రాన్స్‌యూని యన్ సిబిల్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ భవేష్ జైన్ మాట్లాడుతూ.. "రుణాలపై అవగాహన కేవలం అప్పు తీసుకోవడానికి మాత్రమే కాదు. ఆర్థిక ప్రపంచంలో నమ్మకాన్ని, విశ్వసనీయతను పెంచుకోవడానికి ఇది కీలకం. డిసెంబర్ 2024 నాటికి 13 కోట్ల మంది తమ సిబిల్ రిపోర్ట్, స్కోర్‌ను పరిశీలించారు. ఇది క్రెడిట్ గురించి ప్రజల్లో పెరుగుతున్న అవగాహనకు నిదర్శనం. ఈ భాగస్వామ్యం ద్వారా, చిన్న రుణ సంస్థలు, వారి ఖాతాదారులకు ఆర్థికంగా మరింత మెరుగైన భవిష్యత్తును అందించాలని మేము ఆశిస్తున్నాం" అని తెలిపారు.

# వడ్డీ రేట్లు అర శాతం తగ్గింపు

రిజర్వ్ బ్యాంక్ వరుసగా మూడోసారి వడ్డీ రేట్లకు కోత విధించింది. మూడు రోజుల పాటు జరిగిన ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) సమీక్షలో కీలక రెపోరేటును 50 బేసిస్ పాయింట్లు తగ్గించడం ద్వారా 5.50 శాతానికి చేర్చింది. ఫిబ్రవరిలో 25 బేసిస్ పాయింట్లు, ఏప్రిల్‌లో 25 బేసిస్ పాయింట్లు చొప్పున వడ్డీ రేట్లను తగ్గించింది. మొత్తంగా రుణాలపై వడ్డీ ఒక్క శాతం మేర కోత విధించడంతో పాత, కొత్త గృహ, వాహన, వ్యక్తిగత తదితర రుణగ్రహీతలపై వడ్డీ భారం కొంత తగ్గనుంది. ఆర్‌బీఐ ఎంపీసీ భేటీ తర్వాత శుక్రవారం ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ద్రవ్యోల్బణం స్థిరంగా తగ్గుతోందన్నారు. ప్రపంచ అనిశ్చితులు ఉన్నప్పటికీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో భారత జీడీపీ 6.5 శాతం పెరగొచ్చన్నారు. పెట్టుబడిదారులకు అపార అవకాశా



లు కల్పిస్తోందన్నారు. రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ అంచనాలను 4 శాతం నుంచి 3.7 శాతానికి తగ్గిస్తున్నామన్నారు. ద్రవ్య పరపతి విధాన కమిటీ సర్దుబాటు వైఖరి నుంచి స్థిర విధానానికి మారాలని నిర్ణయించినట్టు మల్హోత్రా తెలిపారు. మరోవైపు బ్యాంక్‌ల వద్ద నగదు లభ్యతను పెంచడానికి నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్ఆర్)ను 100 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో సీఆర్ఆర్ 4 శాతం నుంచి 3 శాతనికి తగ్గనుంది. దీన్ని సెప్టెంబర్ నుంచి 25 బేసిస్ పాయింట్ల చొప్పున నాలుగు విడతలుగా అమలు చేయనున్నట్టు తెలిపింది. ఈ నిర్ణయం బ్యాంకింగ్ వ్యవస్థలోకి దాదాపు రూ. 2.5 లక్షల కోట్ల నగదు లభ్యతను పెంచనుందని అంచనా వేసింది. దీంతో బ్యాంకు మరిన్ని రుణాలు మంజూరు చేసేందుకు వీలు కల్పించినట్టవుతుంది. ఈ ఏడాది జనవరి నుంచి రూ.9.5 లక్షల కోట్ల ద్రవ్యాన్ని వ్యవస్థలోకి తీసుకొచ్చామని మల్హోత్రా తెలిపారు. విదేశీ మారక నిల్వలు 691.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయన్నారు. దీంతో మరో 11 నెలల వరకు దిగుమతులకు ఇబ్బంది ఉండదన్నారు. ఈ దఫా వడ్డీ రేట్లలో పావు శాతం తగ్గింపు ఉండొచ్చని నిపుణులు అంచనా వేయగా.. ఎస్‌బీఐ మాత్రం అర శాతం కోత ఉండొచ్చని ముందస్తు భావించడం విశేషం.

# స్పోర్ట్స్

## కొత్త నాయకుడికి తొలి సవాల్..
# ఇంగ్లండ్ చేరుకున్న భారత జట్టు

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ కొత్త సైకిల్(2025-27) తొలి సిరీస్ కోసం భారత జట్టు ఇంగ్లండ్ చేరుకుంది. శుక్రవారం రాత్రి మీడియా సమావేశం అనంతరం హెడ్‌కోచ్ గంభీర్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో పాటు టీమిండియా బృందం ముంబైలో లండన్ విమానం ఎక్కింది. సుదీర్ఘ ప్రయాణం అనంతరం శనివారం భారత ఆటగాళ్లు ఇంగ్లండ్‌లో అడుగుపెట్టారు. 5 టెస్టుల సిరీస్ కోసం భారత బృందం ఇంగ్లండ్‌లో కాలు మోపింది అంటూ బీసీసీఐ ఎక్స్ ఖాతాలో వీడియో పోస్ట్ చేసింది. దేశవాళీ, ఐపీఎల్‌లో నిలకడగా రాణించిన సాయి సుదర్శన్ ఇంగ్లండ్ గడ్డపై టెస్టుల్లో అరంగేట్రం చేయనున్నాడు. ఇంగ్లండ్ పిచ్‌లపై కూడా చెలరేగి ఆడాలనుకుంటున్న ఈ చిచ్చరపిడుగు సిరీస్ కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నట్టు చెప్పాడు. భారత జట్టులో అది కూడా టెస్టు ఆటగాడిగా ఎంపిక కావడం నిజంగా చాలా గొప్ప విషయం. లండన్‌లోకి స్వాగతం పలుకుతున్నా సుదర్శన్ బీసీసీఐ పోస్ట్ చేసిన వీడియోలో అన్నాడీ యువకెరటం. సీనియర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, అశ్విన్‌ల గైర్హాజరీలో తొలిసారి భారత జట్టు విదేశీ పర్యటనకు వెళ్లింది. ఇక కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌కు ఇదే మొదటి సిరీస్. సో.. నాయకుడిగా తనను తాను నిరూపించుకునేందుకు అతడికి ఇదొక అవకాశం. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌ను ప్లే ఆఫ్స్ తీసుకుకెళ్లిన ఈ యంగ్ కెప్టెన్.. ఇప్పుడు కోట్లాది మంది ఆశల్ని మోస్తూ ఇంగ్లండ్‌లో 'శభాష్ గిల్' అనిపించుకోవాలనే ఆలోచనతో ఉన్నాడు. అతడికి అన్నివిధాలా అండగా కోచ్



గంభీర్ ఉండనే ఉన్నాడు. వీళ్ల కాంబినేషన్‌లో భారత జట్టు సిరీస్ కైవసం చేసుకుంటుందా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. డబ్ల్యూటీసీ సైకిల్‌లో ఇంగ్లండ్, భారత జట్లకు ఇదే మొట్ట మొదటి సిరీస్. జూన్ 20 లీడ్స్ వేదికగా తొలి మ్యాచ్ జరుగనుంది. కాబట్టి.. ఇరు టీమ్‌లు విజయం కోసం గట్టిగానే పోరాడనున్నాయి. బర్మింగ్‌హామ్‌లో జూలై 2న రెండో మ్యాచ్, లార్డ్స్‌లో జూలై 10న మూడో టెస్టు, మాంచెస్టర్‌లో జూలై 23 నాలుగో మ్యాచ్, ఓవల్‌లో ఆగస్ట్ 4న ఐదో టెస్టులో భారత్, ఇంగ్లండ్ తలపడనున్నాయి.

## బెంగళూరు తొక్కిసలాట..
## విరాట్ కోహ్లీపై పోలీసులకు ఫిర్యాదు

ఆర్‌సీబీ విజయోత్సవ కార్యక్రమం సందర్భంగా బెంగళూరులో బుధవారం జరిగిన తొక్కిసలాట ఘటనతో స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ చిక్కుల్లో పడ్డారు. ఈ ఘటనకు బాధ్యుడిని చేస్తూ కోహ్లీపై కేసు నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదులు వస్తున్నాయి. శివమొగ్గ జిల్లాకు చెందిన హెచ్‌ఎమ్ వెంకటేశ్ అనే వ్యక్తి కబ్బన్ పోలీసు స్టేషన్‌లో కోహ్లీపై ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై ఇప్పటికే రిజిస్టరైన కేసులో భాగంగా ఈ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఐపీఎల్ 2025లో ఆర్‌సీబీ జట్టు విజయం సాధించిన విషయం తెలిసిందే. దాదాపు 18 ఏండ్ల నిరీక్షణ తర్వాత ఐపీఎల్ కప్పును ముద్దాడింది. ఈ



సందర్భంగా బుధవారం బెంగళూరులో ఆర్‌సీబీ విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో తొక్కిసలాట జరిగింది. ఈ దుర్ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. 47 మందికిపైగా గాయపడ్డారు. ఇప్పటికే ఈ ఘటనపై ఆర్‌సీబీ, కర్ణాటక క్రికెట్ సంఘం, ఈవెంట్ మేనేజర్లపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. మరోవైపు ఘటన నేపథ్యంలో ఆర్‌సీబీ జట్టు స్టార్ ఆటగాడైన విరాట్ కోహ్లీ పేరు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తొక్కిసలాటకు భాద్యుడిగా కోహ్లీని అరెస్ట్ చేయాలని సోషల్ మీడియాలో నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు ArrestKohliని నెటిజన్లు విపరీతంగా ట్రెండ్ చేస్తున్నారు.

## జోస్ బట్లర్ విధ్వంసం..
## విండీస్‌ను చిత్తు చేసిన ఇంగ్లండ్



వెస్టిండీస్‌తో మూడు టీ20ల సిరీస్‌లో ఇంగ్లండ్ శుభారంభం చేసింది. చెస్టర్-లె-స్ట్రీట్ వేదికగా జరిగిన తొలి టీ20లో 21 పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లీష్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. ఇంగ్లండ్ బ్యాటర్లలో స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ జోస్ బట్లర్ విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. ఫస్ట్ డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన బట్లర్.. విండీస్ బౌలర్లను ఊతికారేశాడు. ఈ మ్యాచ్‌లో కేవలం 59 బంతులు మాత్రమే ఎదుర్కొన్న బట్లర్.. 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 96 పరుగులు చేశాడు. అతడితో పాటు యువ ఓపెనర్ జేమీ స్మిత్(38), జాకబ్ బెతల్(23) రాణించారు. విండీస్ బౌలర్లలో షెఫర్డ్ రెండు వికెట్లు పడగొట్టగా.. జోషఫ్, రస్సెల్, ఛేజ్ తలా వికెట్ సాధించారు.

**తిప్పేసిన డాసన్..**

అనంతరం లక్ష్య ఛేధనలో వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 167 పరుగులకే పరిమితమైంది. ఇంగ్లండ్ స్పిన్నర్ లియామ్ డాసన్ ధాటికి కరేబియన్ బ్యాటర్లు విల్లవిల్లాడారు. డాసన్ నాలుగు వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి జట్టును దెబ్బతీశాడు. అతడితో పాటు జాకబ్ బెతల్, మాథ్యూ పాట్స్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. ఇక విండీస్ ఇన్నింగ్స్‌లో ఎవిన్ లూయిస్(39) పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇరు జట్ల మధ్య రెండో టీ20 బ్రిస్టల్ వేదికగా ఆదివారం జరగనుంది.



# ఘట్టమేని ఫ్యామిలీ నుంచి మరో హీరో... మహేశ్ బాబు భారీ స్కెచ్!

టాలీవుడ్‌లో ఘట్టమనేని ఫ్యామిలీకి మంచి గుర్తింపు ఉంది. తెలుగు చిత్ర పరిశ్రమలో సాహసానికి, మంచితనానికి కేరాఫ్‌గా నిలిచారు సూపర్‌స్టార్ కృష్ణ ఈ ప్యామిలీ నుంచి వచ్చిన వాడే. ఆ తర్వాత కృష్ణ వారసుడిగా మహేశ్ బాబు హీరో అయ్యాడు. తనదైన శైలీలో సినిమాలు చేస్తూ పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగాడు. ఇప్పుడు ఘట్టమేని ఫ్యామిలీ నుంచి మూడో తరం హీరో రాబోతున్నాడు. సూపర్ స్టార్ ఘట్టమనేని కృష్ణ మనవడు, మహేశ్ అన్నయ్య రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ హీరోగా ఓ చిత్రం తెరకెక్కబోతోంది. ఈ కొత్త ప్రాజెక్టును దర్శకుడు అజయ్ భూపతి స్వయంగా హెల్మ్ చేయనున్నారని తాజా సమాచారం. %=ఠ% 100 వంటి బ్లాక్‌బస్టర్‌తో తన ప్రతిభను చాటిన అజయ్ భూపతి, ఇటీవల థ్రిల్లర్ “మంగళవరం”తో మళ్ళీ ఆకట్టుకున్నాడు. ప్రస్తుతం “మంగళవరం 2” ప్రీ-ప్రొడక్షన్ పనుల్లో ఉండగానే, మరో హై-ప్రొఫైల్ లాంచింగ్ ప్రాజెక్ట్‌కి శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. ఈ సినిమా ద్వారా జయకృష్ణ వెండితెరకు పరిచయమవుతున్నాడు. ఈ చిత్రానికి ఇద్దరు ప్రముఖ నిర్మాతలు మద్దతు ఇస్తున్నట్టు సమాచారం. భారీ బడ్జెట్ కేటాయించి వైజయంతి ఆర్ట్స్, అనంది ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్ పై ఈ సినిమాను రూపొందించనున్నారట. ఈ సినిమాకు సంబంధించిన కథ, నటీనటులు, షూటింగ్ షెడ్యూల్ వివరాలు ప్రస్తుతానికి గోప్యంగా ఉంచారు. అయినప్పటికీ, సూపర్ స్టార్ ఫ్యామిలీ నుంచి మరో హీరో వస్తున్నారని తెలియడంతో చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. జయకృష్ణ ప్రస్తుతం లండన్‌లో ప్రొఫెషనల్ నటనా శిక్షణ తీసుకుంటున్నాడని సమాచారం. సోషల్ మీడియాలో ఇటీవల బయటకు వచ్చిన ఫోటోల ద్వారా అతని లుక్ పై కూడా జనాల్లో ఆసక్తి పెరిగింది. ఇక ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ ప్రాజెక్ట్‌ను జయకృష్ణ బాబాయి, టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు స్వయంగా పర్యవేక్షిస్తున్నారని ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. మంచి లాంచ్ కోసం అవసరమైన నిర్మాణ విలువలు, సాంకేతిక ప్రమాణాలపై మహేష్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు టాక్. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో వెలువడే అవకాశం ఉంది.






# ప్రేమంటే గమ్యం కాదు.. ప్రయాణం.. ‘8 వసంతాలు’ నుంచి కొత్త టీజర్

టాలీవుడ్ యువ దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం ‘8 వసంతాలు’ దాదాపు 7 సంవత్సరాల తర్వాత మెగాఫోన్ పట్టిన ఈ దర్శకుడు ప్రస్తుతం లేడీ ఓరియెంటెడ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఈ సినిమాను టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవి శంకర్ నిర్మిస్తుండగా.. ఈ సినిమాలో మ్యాడ్ చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న అనంతిక సనిల్ కుమార్ లీడ్ రోల్‌లో నటిస్తుంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసిన చిత్రయూనిట్ తాజాగా మరో అప్‌డేట్‌ను పంచుకుంది.ఈ సినిమాను జూన్ 20న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త టీజర్‌ను పంచుకుంది. ఫస్ట్ టీజర్‌లో కథానాయికను పరిచయం చేసిన టీమ్.. రెండో టీజర్‌లో హీరో పాత్రను పరిచయం చేసింది. మధురం అనే షార్ట్ ఫిల్మ్‌తో గుర్తింపు తెచ్చుకున్న రవి తేజ దుగ్గిరాల ఈ సినిమాలో కథానాయకుడిగా నటిస్తున్నాడు. ‘ఊటీకి కొత్తగా వచ్చిన తెలుగు రచయిత అతడు. తను పదాలను ప్రేమతో రాస్తే తడిసిన గులాబీ పూలలా ఉంటాయి. అదే కసితో రాస్తే, పిన్ పీకిన గ్రనేడ్‌లా ఉంటాయి’ అంటూ మొదలైన టీజర్ ప్రేమ కవిత్వంతో పొంగిపోయేలా ఉంది. ‘ప్రేమంటే మనం చేరాల్సిన గమ్యం కాదు.. చేయాల్సిన ప్రయాణం’ అంటూ హీరో చెప్పిన డైలాగ్ అకట్టుకుంది. ప్రస్తుతం వైరల్‌గా మారిన ఈ టీజర్‌ను మీరు చూసేయండి.

# ఉత్కంఠగా ఆది సాయికుమార్ ‘శంబాల’ టీజర్

టాలీవుడ్ యువ కథానాయకుడు ఆది సాయికుమార్ నటిస్తున్న తాజా చిత్రం ‘శంబాల.. ఏ మిస్టిక్ వరల్డ్’ యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్న ఈ సూపర్ నాచురల్ హారర్ థ్రిల్లర్‌లో అర్చన అయ్యర్, స్వాసిక్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా నుంచి టీజర్‌ను తాజాగా విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ విశ్వంలో అంతుపట్టని రహస్యాలు ఎన్నో ఉన్నాయి. సైన్స్‌కు సమాధానం దొరకనప్పుడు వాటిని మూఢనమ్మకం అంటుంది. అదే సమాధానం దొరికితే అదే తన గొప్పతనం అంటుంది అనే డైలాగ్‌తో ఈ టీజర్ స్టార్ట్ అవుతుంది. అనంతరం ఆకాశం నుంచి ఒక ఉల్క లాంటి రాయి కిందికి వచ్చి ఒక ఊరిలో పడుతుంది. అయితే అది పడిన తర్వాత నుంచి ఆ ఊరిలో ప్రజలు వింతగా ప్రవర్తిస్తుంటారు. అయితే దాని వెనుక ఉన్న రహస్యం ఏంటీ అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే. ఆది సాయికుమార్ ఈ చిత్రంలో భౌగోళిక శాస్త్రవేత్తగా ఓ ఛాలెంజింగ్ పాత్రలో కనిపించనున్నారు.




# అల్లు అర్జున్ సరసన బాలీవుడ్ బ్యూటీ..

‘పుష్ప 2’ తర్వాత అల్లు అర్జున్ ఏ సినిమా చేస్తాడా అని ఎదురుచూసిన అభిమానులకు.. కొన్నిరోజుల క్రితం సమాధానమిచ్చేశాడు. తమిళ దర్శకుడు అట్లీతో భారీ పాన్ ఇండియా మూవీ చేయబోతున్నట్లు అనౌన్స్‌మెంట్ వీడియో రిలీజ్ చేశారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ నడుస్తున్న నేపథ్యంలో పలు రూమర్స్ వచ్చాయి. ఇప్పుడు వాటికి చెక్ పెడుతూ నిర్మాణ సంస్థ నుంచి అధికారికంగా ఓ అప్‌డేట్ వచ్చేసింది. హీరోయిన్ ఎవరనేది ప్రకటించారు. ప్రభాల్ ‘కల్కి’ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన దీపికా పదుకొణెని అల్లు అర్జున్‌కి జోడీగా ఎంపిక చేశారు. బన్నీకి ఈమెతో పనిచేయడం తొలిసారే. కానీ దర్శకుడు అట్లీ మాత్రం తన గత చిత్రం ‘జవాన్’లో దీపికతో కలిసి పనిచేశాడు. ఇప్పుడు బన్నీతో చేయబోయే మూవీలోనూ ఈమెని హీరోయిన్‌గా ఎంపిక చేశాడు. ఈ మేరకు ఓ వీడియోని రిలీజ్ చేశారు. గత కొన్నిరోజుల నుంచి దీపికా పదుకొణె వార్తల్లో నిలుస్తోంది. ‘స్పిరిట్’ కోసం సందీప్ రెడ్డి వంగా ఈమెని అప్రోచ్ అయ్యాడు. దాదాపు సెట్ అనుకునే టైంలో ప్రాజెక్ట్ నుంచి దీపిక బయటకొచ్చింది. ఈ క్రమంలోనే స్టోరీని లీక్ చేయడం లాంటివి జరిగేసరికి సందీప్ వంగా.. ఈమె పేరు చెప్పకుండా పరోక్షంగా ట్వీట్ పెట్టాడు. మరోవైపు 8 గంటల షిఫ్ట్ కారణంగా ‘కల్కి 2’ నుంచి కూడా ఈమె తప్పుకోనుందనే రూమర్స్ వస్తున్నాయి. ఇలా కాంట్రవర్సీ పుకార్లకు కేరాఫ్ అయిన దీపిక.. బన్నీ-అట్లీ మూవీ విషయంలో ఏం చేస్తుందో చూడాలి? దీపిక స్వతహాగా కన్నడ అమ్మాయి అయినప్పటికీ.. కెరీర్ ప్రారంభం నుంచి హిందీలోనే సినిమాలు చేస్తూ వచ్చింది. పద్మావత్, రామ్ లీలా తదితర చిత్రాలు ఈమె చాలా గుర్తింపు తీసుకొచ్చాయి. ఇక తనతో పాటు కలిసి సినిమాలు చేసిన రణ్‌వీర్ సింగ్ ని ఈమె పెళ్లి చేసుకుంది. కొన్నాళ్లకు వీళ్లకు ఓ కూతురు కూడా పుట్టింది. మధ్యలో కాస్త బ్రేక్ తీసుకుంది కానీ ఇప్పుడు మళ్లీ బిజీ కానుంది.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.